నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 12, డిసెంబర్ 2023 16 పేజీలు




## జానా ఇంటికి సీఎం రేవంత్

హాలియా, ప్రభాతవార్త : మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడానికి సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లారు. సీఎంను జానా దంపతులు స్వాగతించి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కొంత సమయం పాలన విషయాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం.

సీఎంను సన్మానించిన జానా దంపతులు



# పాలనపై ఫోకస్



- కొనసాగుతున్న రెండు గ్యారెంటీల అమలు
- రైతుబంధు, రుణమాఫీపై దృష్టిసారించిన ప్రభుత్వం
- నామినేటెడ్ పదవుల నియామకాలకై సన్నాహాలు




ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో రెండు నెలల పాటు పరిపాలన అంతంత మాత్రంగా సాగింది. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ఏ కార్యక్రమం కూడా ముందుకు సాగలేదు. డిసెంబర్ 3 వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సంగతి తెలిసిందే. అక్టోబర్ మొదటి వారంలో ఎన్నికల కమీషన్ షెడ్యూల్ ప్రకటించింది. నవంబర్ 3న నోటిఫికేషన్ జారీ కావడంతో నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. సుమారు రెండు నెలల పాటు ప్రభుత్వ పథకాలు కూడా ముందుకు సాగకుండా స్తంభించాయి. ఎట్టకేలకు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారు. ఈ నెల 7న కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి, 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తరువాత నుండి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై ఫోకస్ పెట్టింది. ప్రజా ప్రభుత్వంగా పేర్కొంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని ఒక్కొక్కటిగా హామీలను అమలు చేస్తూ కొత్త ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఇప్పటికే రెండు గ్యారెంటీలపై సంతకాలు చేసి అమలు చేస్తున్నారు.

2వ పేజీలో...

## మేడిగడ్డ బ్యారేజి పిల్లర్లు కుంగడంపై విచారణ

ప్రభాతవార్త, సూర్యాపేట

మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగడం పట్ల తక్షణమే విచారణ జరిపించేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రిగా భాద్యతలు చేపట్టిన అనంతరం సోమవారం హైద్రాబాద్ జలసౌధ భవన్‌లో నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజ పిల్లర్లు కుంగిన విషయమై పూర్తి నివేదికను అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. త్వరలో మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శిస్తానన్నారు.

2లో...

సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





ఓటరు జాబితా రూపకల్పనపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని

## ఓటరు జాబితాలో నమోదు



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చోటు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బందిగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌తో కలిసి జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.

2లో...

# పాలనపై ఫోకస్

మొదటి పేజీ తరువాయి

మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పథకాల అమలు కొనసాగుతుంది. ముఖ్యంగా ఆర్టీసి బస్సుల్లో మహిళలు ప్రయాణిస్తూ ఎంతో సౌకర్యంగా ఉందంటూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకం ప్రభుత్వానికి మహిళల నుండి మంచి పేరు వచ్చింది. ఈ పథకాన్ని ఇదే విధంగా కొనసాగించాలని మహిళలు కోరుతున్నారు. బస్సుల సంఖ్యను కూడా పెంచాలంటున్నారు. ఆరోగ్యశ్రీ విషయంలో నిధులు రూ. 10 లక్షలకు పెంచడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మరో అడుగు ముందుకేసి రైతుబంధు, రుణమాఫీ అమలుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిసారించారు. యాసంగి సీజన్ ప్రారంభం కావడంతో రైతుబంధు పెట్టుబడి సాయంకై రైతాంగం ఎదురుచూస్తుంది. ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తుండడంతో ముఖ్యమంత్రి వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన నేపథ్యంలో మాఫీకై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకు అవసరమైన మొత్తాన్ని సర్దుబాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా రైతులు రైతుబంధు, రుణమాఫీ విషయంలో ప్రభుత్వాన్ని కోరుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా వారి డిమాండ్ల పరిష్కారానికై చర్యలు తీసుకుంటుంది. రైతుబంధు పెట్టుబడి సహాయాన్ని నాలుగైదు రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేసేలా సనాహాలు చేస్తుంది. టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన చేసే దిశగా ప్రభుత్వం దృష్టిసారించింది. గతంలో గ్రూప్స్ ప్రశ్నాపత్రాలు లీకవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారు. ఎన్నికల్లో కూడా నిరుద్యోగ యువత కాంగ్రెస్ ప్రభుత్వానికే అనుకూలంగా వ్యవహరించింది. గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి నిరుద్యోగులకు నష్టం వాటిల్లకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేలా టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వివిధ కార్పోరేషన్లకు చైర్మన్లుగా 56 మ ందిని నామినేటెడ్ పోస్టుల్లో నియమించగా కాంగ్రెస్ ప్రభుత్వం వారి నియామకాలను రద్దు చేసింది. సదరు నామినేటెడ్ పోస్టుల్లో కాంగ్రెస్‌కు చెందిన కొత్త వారిని నియమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిసారించారు. మార్క్‌ఫెడ్, సీడ్స్ కార్పోరేషన్, మత్స్య సహకార, సివిల్ సప్లయ్, గ్రంథాలయ, ఎస్సీ కార్పోరేషన్, గిరిజన కార్పోరేషన్, పర్యాటక, సాహిత్య అకాడమీ తదితర కార్పోరేషన్‌లకు చైర్మన్లుగా కొత్త వారిని నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇదిలా ఉండగా రూ. 2 లక్షల రుణమాఫీకై సుమారు రూ. 36 వేల కోట్లు అవసరమని అధికారులు భావిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తాన్ని ఒకేసారి మాఫీ చేయాలంటే ఇబ్బంది కలగనున్న నేపథ్యంలో దశల వారీగా మాఫీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది. కాగా నామినేటెడ్ పోస్టులకు చైర్మన్లను మొదటి నుండి పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవులు కట్టబెట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. అంతే కాకుండా మరో 6 నుండి 10 మందిని కేబినెట్‌లోకి తీసుకుని శాఖలను కేటాయించి పాలనను పరుగులు పెట్టించేందుకు ప్రభుత్వం యోచిస్తుంది. కొంత మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో కొందరికి మంత్రి పదవులతో పాటు మరికొందరికి నామినేటెడ్ పదవులను ఇవ్వనున్నారు. పలు ప్రభుత్వ విభాగాల్లో ఫైల్స్ మాయమైన విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో విచారణ జరిపించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ విభాగాల్లో ఫైల్స్ మాయం కావడమేమిటని చర్చనీయాంశం కావడంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఏది ఏమైనప్పటికీ మరో వారం, పది రోజుల్లో పాలనను మరింత పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు.

## మేడిగడ్డ బ్యారేజి పిల్లర్లు కుంగడంపై విచారణ

మొదటి పేజీ తరువాయి

తాను సందర్శించినప్పుడు కాంట్రాక్టర్లు, అధికారులు తప్పనిసరిగా ఉండాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని విషయాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకున్న లోపాలను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. అధికారులు కూడా ఈ విషయమై నివేదికలను అందజేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న సాగు నీటి అంశాలన్నింటిని అమలు చేసి తీరుతుందన్నారు. తెలంగాణకు కృష్ణా జలాల హక్కు వాటాకై పోరాడుతామన్నారు. తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాలు రప్పించేలా కృషి చేస్తామన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు హోదా సాధించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు తొందరగా నీరు ఇవ్వగలిగే పెండి ంగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని, ఫాస్ట్‌ట్రాక్ ప్రాతిపదికన పూర్తిగావిస్తామన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపడతామన్నారు. 40 వేల చెరువుల పరిధిలో ఆయకట్టును మెరుగుపర్చడానికి అవసైరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సాగు నీటి అంశాలపై అధికారులతో మంత్రి సమీక్ష చేసి పలు సలహాలు, సూచనలిచ్చి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. నేడు సివిల్ సప్లయ్ శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష చేయనున్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

మెదటి పేజీ తరువాయి




వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1,2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ 2024కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరుగుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తిస్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, అడ్రస్‌ను, పోలింగ్ కేంద్రాల జి.ఐ.ఎస్. ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. జనవరి 6,2024న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22,2024వరకు సదరు జాబితాపై ప్రజలనుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్‌ను పూర్తిస్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8,2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదేసమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలకపాత్ర పోషిస్తుందని అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

అనంతరం అధికారులకు తో సమావేశమైన జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలు రెండు కిలోమీటర్ల పరిధిలోనే ఉండాలన్నారు. ఈ విషయంలో ఎంపీడీవో, ఎమ్మార్వోలు, సర్వేయర్లు, ఎంపివోలు ఎన్నికల నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాల వారీగా డిపిఓ, ల్యాండ్ సర్వే ఏడి తగు సహకారం అందించాలని ఆయన తెలిపారు. అన్ని మండలాల ఎంపీడీవోలకు తగు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ వారిగా ఆర్డీవోలు పర్యవేక్షిస్తూ తాసిల్దార్లకు తగు సూచనలు చేయాలని, అదేవిధంగా బిఎల్ఓల పనితీరును పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతిపాదనలు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈఓ లకు పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఆర్డీవోలు రవి, దామోదర్, ఏవో మోతిలాల్, ఎలక్షన్ డీటీ విజయ్, సూపర్ ఇంటెండెంట్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన చెర్వుగట్టు క్షేత్రం



పండుగశోభను సంతరించుకున్న గట్టు ప్రాంతం

### కార్తీకదీపారాధనలు, శివనామస్మరణలతో కొండపై కోలాహలం

### భారీగా బారులు తీరిన భక్తులు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** హరిహరులకు ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసం చివరి సోమవారం మాసశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకుని అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతూ జిల్లాకే తలమానికంగా నిలుస్తున్న మండలంలోని చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసోత్సవాల సంర్భంగా గట్టు ప్రాంతమంతా జిల్లా నలుమూలలనుండే కాకుండా రాష్ట్రం నలుమూలలనుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకోడానికి తరలివచ్చిన భక్తులతో జనసంద్రంగా మారింది. చివరి సోమవారం, మాసశివరాత్రి మరియు మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం కావడంతో చెర్వుగట్టుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పండుగవాతావరణం సంతరించుకుంది. కార్తీక దీపారాధనలు, పంచాక్షరీ మంత్ర స్మరణలతో అన్ని చోట్లా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. పరమశివునికి ప్రత్యేక అభిషేకములు ఒక వైపు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు మరోవైపు నిర్వహిస్తూ హరిహరులను ప్రసన్నంచేసుకునేందుకు భక్తులు ప్రార్థించారు. శివపంచాక్షరీ మంత్రము, గోవిందనామస్మరణలతో ప్రాంతమంతా శోభిల్లుతుండగా, స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఎసుకవేస్తే రాలనంతగా భక్తులతో చెర్వుగట్టు ప్రాంతమంతా భాసిల్లింది. ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం కారణంగా మహిళలు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకోడానికి తరలిరావడంతో బస్సులన్నీ మహిళలతో కిటకిటలాడాయి.




## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ, సర్వే ఆండ్ ల్యాండ్ రికార్డ్స్, డి.అర్.డి.ఓ, వివిధశాఖలకు దరఖాస్తులు అందించారు.



# మెడికల్ కాలేజీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్ కార్మికుల ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మెడికల్ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసిరాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో నల్లగొండ అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలల పూర్తయి ఆరోనెల గడుస్తున్న నేటి కూడా వేతనాలు చెల్లించకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బడ్జెట్ వచ్చి ఉన్నప్పటికి కూడా కాంట్రాక్టర్ చెల్లించకుండా కాలేజీ ప్రిన్సిపాల్ తాత్సారం చేయడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



ఆరోపించారు. కనీస వేతనం చట్టం జీవో నెం.60 ప్రకారం రూ. 15,600 చెల్లించాల్సి ఉన్నప్పటికి కేవలం 6000 మాత్రమే చెల్లిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కోర్టు పేరు చెప్పి ఎంతకాలం కొత్త టెండర్లు పూర్తి చేయకుండా కార్మికులకు అన్యాయం చేస్తారని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ యాజమాన్యంపై, ప్రిన్సిపల్‌పై తక్షణమే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని కార్మి కులకు న్యాయం చేయాలని దేవేందర్‌రెడ్డి కోరారు. ఐదు నెలలుగా వేతనాలు లేక కార్మికులు ఇంటి అద్దెలు, పిల్లల ఫీజులు కట్టలేక, కుటుంబం గడపడం చాలా భారం అయి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య తక్షణమే పరిష్కరించకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందో ళన చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ నాయకులు వి. లింగయ్య, కె.స్వర్ణ, విజయ్, మమత, టి లక్ష్మి, అన్నపూర్ణ, జి. మంగమ్మ, సిహెచ్ అండాలు, ఏం. కరుణ, ఏ కనుక మహాలక్ష్మి, చంద్రమ్మ, ఆర్.కవిత, ఎం. విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌లో రెడ్డి బాంధవుల వన సమారాధన హాజరైన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

*నాగార్జునసాగర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డి బంధువుల ఆధ్వర్యంలో రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్‌లో కార్తీక వనసమారాధన మహోత్సవాన్ని కార్తీక సోమవారం అంగరంగ వైభవంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశసంస్కృతి, సాంప్రదాయాలను అనుసరించి ఆనాదిగా వస్తున్న ఎన్నో పర్వదినాలను మనం పాటిస్తూ వస్తున్నాయని తెలిపారు. కార్తీక వనసమారాధన కేవలం భోజనాలకే పరిమితం కాకుండా ఆటలు, పాటలు కబుర్లకు ఇది చక్కటి వేదిక అన్నారు. భవిష్యత్ తరాలకు కూడామేలు చేకూర్చే వృక్షజాతిని సంరక్షించాలనే నిగాఢ సందేశాన్ని వనసమారాధన అందిస్తున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్, మండల వైస్ యంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, తేరా రంగారెడ్డి, మల్గిరెడ్డి లింగారెడ్డి,మాజీ ఎంపిపి తిరుమలనాధ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, రాయపు రెడ్డి సత్యనారాయణరెడ్డి, కంకణాల భాస్కర్‌రెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, పల్‌రెడ్డి లక్ష్మారెడ్డి, రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



నల్లగొండ నుండి ముషంపల్లి ధర్మపురం వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం రూ. 100కోట్లను రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ ఫోటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం హైద్రాబాదులో పదవీ బాధ్యతలు స్వీకరించిన సమయంలో నాలుగు లైన్ల రోడ్ల నిర్మాణ కోసం రూ. 100కోట్ల ఫైల్ పైన మొదటి సంతకం చేయటాన్ని హర్షిస్తూ సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీకి ముషంపల్లి గ్రామంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నల్లగొండ నుండి వయా ముషంపల్లి ధర్మపురం వరకు నాలుగు లైన్ల రోడ్డుకు రూ. 100కోట్లు కేటాయించి తమకు ఇచ్చిన మాట ప్రకారం మొదటి సంతకం చేసిన ఆర్ అండ్ యంబి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, ఎంపిటిసి స్వాతి కరుణాకం రెడ్డి,గ్రామ సర్పంచ్ బైరెడ్డి వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు విక్రమ్ నాయకులు వంటెద్దు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామశాఖ అధ్యక్షుడిగా పుల్లూరు జగదీష్

*తుంగతుర్తి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన పుల్లూరు జగదీష్ కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మ దినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షుడు కాసర్ల గణేష్ సమక్షంలో నియోజకవర్గ అధ్యక్షులు గంగాధర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పులూ ్లరు జగదీష్ మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పూర్తి కమిటీని ఏర్పాటు చేసి ముందుకు సాగుతూ తనవంతు కృసి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, ఉపాధ్యాక్షులు తప్పెట్ల శంకర్, మూరగుండ్ల వీరయ్య, కొండగడుపుల ఎల్లయ్య, ఎనగందుల మల్లేష్, పుల్లూరి పరశురాం, పొన్నం శ్రావణ్, తూము ముఖేష్, భాస్కరాచారి, నాగరాజు, అనిల్, రమేష్, మహేష్, రాకేష్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ


*పెన్‌పహాడ్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త మామిడి రాములు(53) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు బంటురాజు కుమారుడు(5) నెలల బాటు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృత దేహాలపై మాజీ మంత్రి స్తానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు.



# ఎమ్మెల్యే వీరేశంను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లాలోనే భారీ మెజార్టీతో విజయం సాధించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి,నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డిల అధ్వర్యంలో శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మా నించారు. వారి వెంట పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గుండు నరేందర్, చేకూరి కోటేశ్వర్‌రావు(కోటి), సారెడ్డి శంకర్‌రెడ్డి, మల్లేష్ యాదవ్‌లున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తా

**–అగ్రోస్ మాజీ చైర్మన్ విజయసింహారెడ్డి**


*మిర్యాలగూడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త*



ప్రజల్లోనే ఉంటూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అగ్రోస్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా అయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్ చైర్‌పర్సన్ పదవులను రద్దు చేస్తూ తమను పదవుల నుండి తొలగించినట్లు ప్రకటించడం సరైంది కాదన్నారు. ఈనెల 7న కార్పొరేషన్ చైర్మన్‌కు రాజీనామా చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్ల చైర్మన్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్పొరేషన్ చైర్మన్ పదవుల నుండి అందరిని తొలగించినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం శోచనీయమన్నారు. పదవులు ఎవరికి శాశ్వతం కాదని, పదవులు ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# ఊషయ్య మృతికి టిడిపి నాయకుల ఘన నివాళి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పొలిమెర ఊషయ్య ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆపార్టీ నియోజకవర్గ బాధ్యులు యాతాకుల అంజయ్య, మాజీ మండల అధ్యక్షులు మహ్మద్ జహంగీర్, భువనగిరి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు జినుకుల లింగస్వామి, ఆపార్టీ నాయకులతో కలిపి ఆగ్రామంలోని ఊషయ్య ఇంటికి వెళ్ళి ఆయన మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఊషయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. కుమారుడిని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు పొలిమెర దశరథ, నకిరేకంటి సతీష్ కుమార్, మామిడి హనుమంత్, లోడే యాదగిరి, మామిడి స్వామి, మహమ్మద్ ఆసీస్, మహమ్మద్ ఖలీల్ తదితరులు ఉన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శతకోటి రామనామార్చన

**రాజాపేట ప్రభాతవార్త:**

కార్తీక మాసం సోమవారం రాత్రి భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అందరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలి వేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాధమ్మ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్, నాల్ల శేఖర్, బెజుగం శేఖర్, కూనూరు బిక్షపతి, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగు నూరు రాజు, ఉప్పల రమేష్, పెంట వెంకటేష్, ఎక్కలదేవి సోమ



రాజు, బిర్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రసాద దాత రంగ నరసింహులు లక్ష్మి దంపతుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

**మోత్కూర్ ప్రభాతవార్త:**



ఈనెల 9,10 తేదీలలో సేయింట్ మేరీ హై స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సేక్రెడ్ హార్ట్ హై స్కూల్ మోత్కూర్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి సీహెచ్.శ్రవణ్ కుమార్ త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎం.తానయ్య, పీఈటీలు మోత్కూర్ యాదయ్య, చాంద్‌పాషాలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# విరాళం అందజేస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెలగపురి కరుణాకర్‌రావు

**గుర్రంపోడ్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ మండలంలోని బొడుపాడు గ్రామంలో నూతనంగా నిర్మించే శ్రీ ఆంజనేయస్వామి దేవాళయానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెలగుపురి కరుణాకర్‌రావు రూ. 51,116లు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి గ్రామంలో దేవాలయాలు ఉండాలని, దైవచింతనతోటి మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శిరమనేని ప్రసాద్, ఉప సర్పంచ్ జానపాటి సర్వయ్య, బూరిపల్లి శ్రీను, వెలగపురి రాంబాబు రావు, రాసాల శ్రీను, ఐతగోని వెంకన్న, గంట రమేష్, రాసాల రాంబాబు, వెలగనురి శ్రీనివాస్‌రావు, బైరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

## - ఎంపీపీ రచ్చ కల్పన

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మి నరసింహ రెడ్డి మాట్లాడుతూ.. ఎప్పటికి బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడుతూ ఉంటూ ముందు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీ ఎలక్షన్స్‌లో బీఆర్ఎస్ పార్టీని గెలుపు కోసం కష్టపడి అందరం కలసి పనిచేయాలని కార్యకర్తలు విజ్ఞప్తి చేయడం జరిగింది. కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ఎవరు చేయలేరని, తుంగతుర్తిలో కిషోర్ కుమార్ చేసిన అభివృద్ధి నాయకులు ఎవరు లేరు ఇప్పటివరకు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెబోయిన మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బండి రాజు, మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు గనగాని రాజేష్, బండ స్వరూప, మాజీ అధ్యక్షులు గనగాని యాదగిరి, కురుమేటి అంజయ్య, కురిమేటి గోవర్ధన్, దొండ వెంకన్న, దండెబోయిన మధు, రచ్చ సాగర్ రెడ్డి, బండ వెంకట్ రెడ్డి, మొగులగాని వెంకటేష్, దొండ దశరథ, దండెబోయిన రమేష్, కురిమేటి యాదయ్య, రాచకొండ సుధాకర్, కురిమెటి సుమన్, కురిమెటి రాజ్‌కుమార్, కురిమెటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఘనంగా సన్మానించిన వెంకటేష్ గౌడ్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య ఎన్నికైన తరువాత తొలిసారి యాదాద్రికి వచ్చిన సందర్భంగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్, దత్తాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సోమవారం యాదగిరిగుట్టలోని బీర్ల ఐలయ్య నివాసంలో కలిసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో 50వేల ఓట్ల భారీ మెజారిటీతో ఐలన్నను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బడుగు బలహీనవర్గాల నేత అయిన బీర్ల ఐలయ్యకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు మంత్రిత్వ శాఖను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వీసం రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పుల మల్లేశం, వార్డు సభ్యులు జెరిపోతుల చంద్రయ్య, గుంటి మల్లేశ్ యాదవ్, ధానబోయిన నర్సమ్మ బొందయ్య, పాల సంఘం చైర్మన్ జిట్టా కిషన్ యాదవ్, నాయకులు దేవరుప్పుల బాలయ్య, ఐలయ్య, ధానబోయిన



మల్లేశం, నవీన్, కర్నాకర్, నరేష్, ప్రవీణ్, గొప్ప కొండల్ రెడ్డి, గాజే మల్లేశ్, ఏర్రోజు బిక్షపతి చారి, మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో వికసిత్ భారత్ 2047 - ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



నైపుణ్యం నైతికత నిబద్ధత కలిగిన నాణ్యమైన మానవ వనరులు సాంకేతికతతో వికసిత్ భారత్ 2047- అని ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.రాజ్‌భవన్ వేదికగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా॥తమిళిసై సౌందర్ రాజన్ అధ్యక్షతన తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల ఉపకులపతులు మరియు మేధావులతో జరిగిన "వికసిత్ భారత్ - 2047" మేధో మధన సదస్సులో ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి ఉపన్యసించారు.తన ప్రసంగంలో నిపుణత, నైతికతతో కూడిన నాణ్యమైన మానవ వనరుల అభివృద్ధి దేశవృద్ధికి అవసరం అన్నారు.యువతలో ఉండే సహజమైన ఉత్సుకత, చలన శీలత, సాంకేతికతను ప్రోత్సహించి నూతన ఆవిష్కరణలను అందించ వచ్చునన్నారు.రాబోవు రోజుల్లో భారతదేశ అభివృద్ధికి జరగాల్సిన మార్పులు అవలంబిచాల్సిన విధానాలను చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, పాలకమండలి సభ్యురాలు డా॥శ్రీదేవి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేఖ, డా॥వై ప్రశాంతి, డా॥లక్ష్మీప్రభ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులుగా నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని తమ స్వగ్రామం అయిన సైదాపురం గ్రామం శివాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కట్టెకోల హన్మంతు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నాయికోడే యుగెందర్, మండల నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చిత్తర్ల అనిల్, యాస మురళి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగానీ కిరణ్, పట్టణ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు లోడి మహేష్, పైళ్ల మహేష్, దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

*మర్రిగూడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త*



మర్రిగూడ మండల పరిధిలోని రాజాపేట తండా వద్ద టాటా ఏస్ వాహనం నడుపుతున్న వాహన డ్రైవర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయాలపాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదగిరి భానుప్రసాద్ మాల్ మార్కెట్‌లోని ఒక బిస్కెట్ ఏజెన్సీలో పనిచేస్తున్నాడు. బిస్కెట్ లోడ్‌తో వెళ్తున్న వాహనం రాజాపేట తండా రోడ్డు వద్ద అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో ఆయన కుడి చేతి మూడు వేళ్లు తెగిపడి తీవ్ర రక్తస్రావం జరిగింది. స్థానికులు క్షతగాత్రుడిని వెంటనే చికిత్స నిమిత్తం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలంలో ప్రథమ చికిత్స నిమిత్తం హైద్రాబాద్ వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ రంగారెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఏజెన్సీ యజమానిని డ్రైవర్ వివరాలను అడగగా కనీసం సాయంత్రం వరకు కూడా సమాచారం ఇవ్వకపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు ఎమ్మెల్యే జయవీర్ మండలానికి రాక

*త్రిపురారం,11 డిసెంబర్,ప్రభాతవార్త:*

నాగార్జున సాగర్ శాసన సభ్యులుగా నూతనంగా ఎన్నికైన కుందూరు జయవీర్‌రెడ్డి తొలిసారిగా ఎమ్మెల్యే హోదాలో ఈ నెల 12న మంగళవారం మండల కేంద్రానికి విచ్చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9గంటలనుండి 11 గంటలకు వరకు ఆయన అందుబాటులో ఉంటున్నందున పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరూ ఆయనను కలవవచ్చున్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన డాన్‌బోస్కో విద్యార్థులు

*చండూరు,11 డిసెంబర్,ప్రభాతవార్త:*



జాతీయ స్థాయి షూటింగ్ బాల్‌లో చండూరు మున్సిపాలిటీ పరిధిలో డాన్‌బోస్కో కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిక్రీడలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండలోని చర్లపల్లి సెయింట్‌మేరి సిబిఎస్‌సి పాఠశాల మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో నలుగురు విద్యార్థులు బాబుని, బెనెడిక్ట్, జినంత, ఉదయ్‌లు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను అభినందిస్తూ, కళాశాలకు గుర్తింపు తెచ్చేవిదంగా జాతీయ స్థాయి పోటీలలో గెలుపొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ రాజేష్, వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల గ్యాస్ లబ్ధిదారులకు ఈకేవైసీ తప్పనిసరి: గిరిధర్‌రెడ్డి

*నూతనకల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ తీసుకున్న లబ్ధిదారులు తమ ఆధార్ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని శ్రీ ఆంజనేయ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డుతో పాటు గ్యాస్ కనెక్షన్‌కు లింకు చేసి ఉన్న మొబైల్‌ను తప్పనిసరిగా తీసుకొని రావాలని మండల కేంద్రంలోని ఆంజనేయ ఇండేన్ గ్యాస్ ఆఫీస్ నందు నమోదు చేయించుకోవలెనని తెలిపారు. లేనియెడల అన్ని రకాల ఉచిత అర్హతలకు అర్హులు కారని వినియోగదారులకు సూచించారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది





ః ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

– ఎమ్మెల్యే జైవీర్‌కు ఘనస్వాగతం

– క్రేన్ సహాయంతో భారీ గజమాల వేసిన అభిమానులు

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 11:*

మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల్లో భాజీ మెజార్టీతో గెలుపొందిన తరువాత మొదటి సారి హాలియాకు విచ్చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలను అమలులో బాగంగా మహిళలకు బస్సు ప్రయాణ్ణా హాలియా బస్టాండ్‌లో సోమవారం ప్రారంభించి మహిళలకు మహాలక్ష్మి టికెట్లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారిత కోసం ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉందని, ఇప్పటికే 6 గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు పరిచామని మిగిలిన 4 గ్యారెంటీలను 100 రోజుల్లో పూర్తి చేసా మన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలు గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజార్టీతో గెలిపించడం సంతోషకంగా ఉందని ప్రతి ఒక్కరిని కాపాడుకుంటానని అర్హులైన అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని, అదే విధంగా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, జెడ్‌పీటీసీ నందికొండ రామేశ్వరీమట్టారెడ్డి, గాలి రవికుమార్, శంకర్‌నాయక్, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్య నారాయణరెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గౌని సుధారాణి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, మందా నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రావుల రాంబాబు యాదవ్, మిర్యాలగూడ ఆర్‌టీసీ డీపో మేనేజర్ బి.పాలు, సీఐ ఆర్,సంధ్యారాణి, బీఈవో గోపనబోయిన శ్రీనివాస్, అనుముల మండల తహసీల్దార్ జయశ్రీ, మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, నాయకులు కట్టేబోయిన అనిల్‌కుమార్‌యాదవ్, పొదిల కృష్ణ, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, నూకల వెంకట్‌రెడ్డి, మజ్జిగపు అశోక్‌రెడ్డి, చల్లా మట్టారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, గోనే నరేందర్‌రావు, పాండునాయక్, అన్వరుద్దీన్, మొయినుద్దీన్, సాజిద్, నకిరేకంటి సైదులు, చేకూరి వంశీ, అన్నెపాక శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

**– జైవీర్‌కు ఘన స్వాగతం:** నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా కుందూరు జైవీర్‌రెడ్డి గెలుపొంది మొదటి సారిగా సాగర్ నియోజకవర్గ కేంద్రమైన హాలియాకు రావడంతో కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. అభిమానులు క్రేన్ సహాయంతో బారీ గజమాలతో స్వాగతించారు. మరో వైపు టాపాసుల మోతలతో జైవీర్ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా కార్యకర్తలు ముందుకు సాగారు. జైవీర్‌కు కరచలనం చేయడానికి యువకులు ఉత్సాహం చూపారు.

జైవీర్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు టీడీపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ అధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలుపొందిన జైవీర్‌రెడ్డిని హాలియా క్యాంపు కార్యాలయంలో సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో పట్టణ అధ్యక్షులు రామస్వామి, నాయకులు నర్సి రెడ్డి, రమణారెడ్డి, మందా తిరుపతయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

## గిరిజనుని మరణానికి కారణమైన ఎస్సైని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలి

–డాక్టర్ మూడవత్ వెంకటేష్ చౌహాన్

*చింతపల్లి ప్రభాతవార్త:*



భూవివాదంలో అత్యుత్సాహం ప్రదర్శించిన ఎస్సైను విధుల నుండి చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో లాకప్ డెత్ అయినటువంటి చింతపల్లి మండలం పాలెం తండాలో సూర్య నాయక్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని బహుజన సమాజ్ పార్టీ దేవరకొండ ఇంచార్జ్ డాక్టర్ మూడవత్ వెంకటేష్ చౌహాన్ అన్నారు. వారి కుటుంబానికి మద్దతుగా ధర్నా నిర్వహించి మాట్లాడుతూ.. పోలీసులు భారత రాజ్యాంగాన్ని అతిక్రమించి పోలీస్ స్టేషన్‌కి పిలిచి గోరాతి ఘోరంగా కొట్టి మనిషిని చంపడాన్ని బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే భక్షిస్తే సామాన్య ప్రజలకు ఏ విధంగా న్యాయం జరుగుతుందని, తనకున్న అధికారాన్ని అతిక్రమించి కొట్టిన ఎస్సై సతీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం కాదు. పూర్తిగా సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. సూర్య నాయక్ కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి, అలాగే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బిఎస్పి దేవరకొండ నియోజకవర్గం కమిటీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు వారాల ఆంజనేయులు, బాంసేపు అధ్యక్షులు ఏకుల రాజారావు, మహిళా కన్వీనర్ సహని, చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగలయ్య, దేవరకొండ మండల అద్యక్షులు గొట్టే శ్రీరాములు, మల్లెపల్లి మండల అధ్యక్షులు కూర శ్రీకాంత్, బివిఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ భరత్, కో కన్వీనర్ పోలే బాలకృష్ణ, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఇంచార్జ్ వింజమూరి శేఖర్, శ్రీకాంత్, బాలరాజు, మధు, రాజేష్, సైదులు, కళ్యాణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్‌లు కల్పించాలి

*త్రిపురారం,11 డిసెంబర్,ప్రభాతవార్త:*

పంచాయతీరాజ్ చట్టసవరణ చేసి త్వరలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో పాత రొటేషన్ పద్దతిలో జనాభా ప్రతిపదికన సర్పంచ్ పదవిని ఎస్సీ కేటగిరీకి కేటాయించాలని కోరుతూ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు పెద్దదేవులపల్లి గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇరిగి క్రాంతి కుమార్ , కొండేటి నాగయ్యలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఆవిర్భావం నుండి సర్పంచ్ పదవిని వివిద కేటగిరీలకు రిజర్వేషన్ కేటాయించారని , 2013లో ఒకే ఎస్టీ మహిళ ఉంటే ఆ కేటగిరీకే సర్పంచ్‌పదవిని కేటాయించారని ,ప్రస్తుతం నూతన పంచాయతీ రాజ్ చట్టం (2018)ను సవరించి సుమారు వెయ్యి జనాభా గల ఎస్సీ సామాజిక వర్గానికి సర్పంచ్ పదవిని రిజర్వేషన్ చేయాలని కోరారు. వారి వెంట కె. రమేష్, కోటేష్ , తదితరులు ఉన్నారు.



## భిక్షంరెడ్డి మృతికి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

చిట్యాల రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన పబ్బతిరెడ్డి భిక్షంరెడ్డి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం ఆపార్టీ నాయకులతో కలిపి ఆ గ్రామంలోని భిక్షంరెడ్డి నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, నూతి వెంకటేష్, బడే లింగయ్య, ఈరటి మహేష్, దూదిగాను రాకేష్, గుండబోయిన శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా కస్తూరి ఫౌండేషన్

పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్11,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం అన్ని రకాల మౌళిక వసతులు కల్పనకు కస్తూరి ఫౌండేషన్ కృషి చేస్తుందని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ అన్నారు,సోమవారం నాడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమపాఠశాలలో 4లక్షల వ్యయంతో పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టిన ఫౌండేషన్ చైర్మన్‌కు పాఠశాల ప్రత్యేక అధికారి సరళ ఆద్వర్యంలో విద్యార్థులతో పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మనించారు,ఈ సందర్భంగా ఆయనకు అభినందన సభ ఏర్పాటు చేశారు, ఈ సభలో ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యతోనే నవసమాజం నిర్మాణం ఏర్పడుతుందని ప్రతి ఒక్కరు కష్టపడి ఉన్నత చదువులు చదివి, తల్లితండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకరావలని అన్నారు,అనంతరం విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో సీఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి యాదగిరి, పాఠశాల,ప్రదానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మోతె, డిసెంబర్ 11, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఎక్స్ ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిధుల నుండి రావిపహాడ్ గ్రామంలో 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను జెడ్‌పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు సోమవారం ప్రారంభించారు. ఎంపీ నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి సీసీ రోడ్డుకు ఐదు లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటేస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

ఆలేరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త:



ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ ఆద్వర్యంలో పలు సమస్యలపై ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. సోమవారం రోజున వైయస్సాన్ గార్డెన్‌లో పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరులోని ప్రధాన సమస్యలు ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం 100 పడకల హాస్పిటల్ పెద్ద వాగుపై బ్రిడ్జి నిర్మాణం ఈ సమస్యలపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి పరిష్కారం చేయగలరని కోరారు. అనంతరం సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునూరి వీరేశం, కోకన్వీనర్లు ఎండి సలీం, రాచకొండ జనార్దన్ చెక్కా వెంకటేష్, మెజారి కుమార్, కెమిడి ఉప్పలయ్య, పద్మ, సుదర్శన్, ఆంజనేయులు, పల్లెకుడవయ్య, నమిలే అంజిబాబు, గార నరేష్, తుంగకుమార్, జూకంటి పౌలు సముద్రాల సత్యం బాంబే రవి, కామెడీకార్ అశోక్, వేటి కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## నేనావత్ సూర్య నాయక్ మృతి బాధాకరం

: రవీంద్ర కుమార్

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలోని పాలెం తండాకు చెందిన నేనావత్ సూర్య నాయక్ మృతి బాధాకకరం అని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం పాలెం తండాలో సూర్య నాయక్ మృత దేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నేనావత్ సూర్య నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూర్య నాయక్ మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. పార్టీ పరంగా అండగా ఉంటాం అని ఆయన తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, క్రిష్టరాయని పల్లి సర్పంచ్ దొంతం చంద్రశేఖర్ రెడ్డి, కొండమల్లేపల్లి ప్రధాన కార్యదర్శి పసునూరి యుగేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చందర్ నాయక్, ముద్దం జోగయ్య, బాదేపల్లి నిరంజన్, కేతావత్ జగన్ నాయక్, సిమర్ల శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కు ఘన సన్మానం

....స్పోర్ట్స్ అసోసియేషన్

**దేవరకొండ,॥ డిసెంబర్,ప్రభాతవార్త:** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌ని స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి సభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎన్‌విటి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడాభివృద్ధికి కృషి చేయాలని, ఇండోర్ స్టేడియంతోపాటు మరిన్ని క్రీడాప్రాంగణాను ఏర్పాటు చేయాని ఎమ్మెల్యేను కోరారు.ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తానని క్రీడాకారు సౌకర్యార్థం అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్,పంతులాల్, వైఎస్ కరుణాకర్, తాళ్ల సురేష్, లెండాల మోహన్ రావు, నేనావత్ కుమార్, కేతావత్ అజయ్,తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్‌కు కళాకారుల సంఘ అభినందనలు

మేళ్లచెరువు డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం జరిగిన మండలస్థాయి కళాకారుల సంఘ సమావేశం జరిగింది.హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొంది నీటిపారుదల,పౌరసరఫరాల మంత్రి గా బాధ్యతలు చేపట్టిన నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేసి కళాకారులంతా స్వీట్లు పంచు కున్నారు. ఉత్తమ్ సారధ్యంలో గ్రామాలు అభివృద్ధి చెందాలని,అధిక దిగు బడులతో వ్యవసాయం అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.ఈ సమావేశంలో కళాకారుల సంఘ బాధ్యులు జనిగె వెంకటేశ్వర్లు,పోశం వెంకటరెడ్డి, మొద్రిమేకల శంకరయ్య, భూక్యా మోన్యానాయక్, రామినేని రాంబాబు, బుస్సా అప్పారావు, కనకయ్య, కొండారు వెంకటరమణ, కోటేశ్వరరావు, పద్మారెడ్డి, అబ్బిరెడ్డి జాన్‌రెడ్డి , రౌతు సైదులు,గుండె బోయిన శంకరయ్య, కొనకంచి ఆంజనేయులు, దాసరి రాములు,అమరబోయిన వెంకటేశ్వర్లు, పల్లె శంభిరెడ్డి, శివ,లక్ష్మమ్మ, పుల్లేశ్వరమ్మ, కనకలక్ష్మి తోపాటు పెద్ద సంఖ్యలో కళాకారులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలతో మూసుకుపోయిన మురికి కాలువ

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని మురుగు కాలువలు పిచ్చి మొక్కలతో మూసుకొని పోవడంతో ప్రజలు ఇబ్బందులపాలవుతున్నారు.మున్సిపాల్టీ పరిధిలోని 15వ వార్డులో డ్రైనేజీ పిచ్చి మొక్కలతో నిండి పరిశుభ్రం చేయకపోవడం వలన దుర్వాసన తట్టుకోలేకపోతున్నామని పరిసర ప్రాంత ప్రజలు వాపోతున్నారు. పిచ్చి మొక్కలతో నిండి మూసుకుపోవడంతో పాములు, తేళ్లు సంచరిస్తున్నాయని దీంతో భయభ్రాంతులకు గురవుతున్నామన్నారు. ఈ కాలువ శుభ్రం చేయకపోవడం వలన దుర్వాసనతో అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని పలుమార్లు మున్సిపాల్టీ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లినా పిచ్చిమొక్కలనుతొలగించడం లేదని ప్రజలు ఆరోపించారు.వెంటనే మున్సిపాల్టీ అధికారులు చొరవ తీసుకొని ఈ డ్రైనేజీని మూసివేసిన పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రం చేయాలని కోరుతున్నారు.

## తుఫాన్‌కు నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని ధర్నా, వినతి

చింతలపాలెం డిసెంబర్ 11 ప్రభాతవార్త



మిచాంగ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన మిర్చి రైతులకు నష్టపరిహారంఅందించి ఆదుకోవాలని సోమవారం మండల రైతు సమాఖ్య ఆధ్వర్యంలో చింతలపాలెం తహసిల్దార్ కార్యాలయంముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండల వ్యాప్తంగా సుమారు 4వేల ఎకరాలు మిర్చి సాగు చేయగా ఎకరానికి రూ.లక్ష పైగా పెట్టుబడులు పెట్టామని తుఫాన్ కారణంగా రూ.4కోట్ల నష్టం వాటిల్లిందనిప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ ధర్నాలో చింతలపాలెం మండల రైతు జెఏసి అధ్యక్షుడు మోర్తాల నాగిరెడ్డి,మోర్తాల వెంకటరెడ్డి,కందుల లక్ష్మారెడ్డి, శ్రీను, మల్‌రెడ్డి సైదిరెడ్డి,పల్ల కొండలు, కవిత, ప్రశాంత్, కాశయ్య సైదా, కోటిరెడ్డి, జగదీష్, షేక్ అబ్రహాం, శివారెడ్డి, సైదులు, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చాను

- రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం
- ప్రాణం ఉన్నంత వరకు ప్రజల పక్షాన పోరాడుతా
- మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**

రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని..ప్రాణం ఉన్నంతవరకు ప్రజల పక్షాన నిలబడుతానని హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌నందు బిఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తూ అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌పార్టీ గెలుపుకోసం కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్‌పార్టీ కుటుంబ సభ్యులెవరు బాధపడొద్దని, అధైర్యపడొద్దని, అందరికీ అండగా ఉంటానని తెలిపారు. హుజూర్‌నగర్‌లోనే ఉంటానని, పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూవారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని



తెలిపారు. గెలిచిన వారికి కొంత సమయం ఇద్దామని,కాంగ్రెస్‌పార్టీ మ్యానిఫెస్టో హామీలను నెరవేర్చి ప్రజలను సంతోషపెట్టాలని కోరారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్‌పార్టీ ప్రతిపక్ష హోదాలో ప్రజా సమస్యలను పరిష్కరించ డంలో కీలకపాత్ర పోషించి ఎన్నికల్లో, భవిష్యత్‌లో మరింత బలంగా శక్తివంతంగా అధికారంలోకి వస్తుందన్నారు. ఎప్పటిలాగే ప్రజల మధ్య ఉంటూ హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌ను సన్మానించిన జడ్‌పిటిసి

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు,భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సోమవారం నేరేడుచర్ల జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాపోలు నర్సయ్య మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా కార్తీక రుద్రాభిషేకములు

- భక్తులతో కిక్కిరిసిన శ్రీస్వయంభు శివాలయం

**మేళ్ళచెరువు డిసెంబర్ 11 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తీక చివరి సోమవారం సందర్భంగా కార్తీక రుద్రాభిషేకములు, రుద్రహోమములు, బిల్వ అర్చనలు,నమకచమక అభిషేకములు, దీపారాధనలు, అన్న ప్రసాద వితరణ,పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునుంచే భారీ సంఖ్యలో ఆలయానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసింది. స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో కార్తీక ఆకాశదీపోత్సవములు,దామోదర అర్చనలు, అభిషేకములు, దీపారాధనలు, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వాహణఅధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండా రెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శివస్వాముల ప్రత్యేక పూజలు

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్‌లోని శ్రీభీమలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా శివమాల ధరించిన శివస్వాములు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శివస్వాములు అఘోరా వేషధారణలోవారి పీఠంవద్ద నుండి శివాలయంనకు కాలినడకన వేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి యరగాని శ్రీనివాసగౌడ్, వట్టికూటి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ అమర్, పంగిసిద్దు,పిట్టల రవి,బెల్లంకొండ రమేష్, మధు, కొండల్,దొడ్డా శివ,సాయి, రామకృష్ణ, రాము,వీరస్వామి, అశోక్, వంశీ, పద్మ, యరగాని గురవయ్య,సత్యనారాయణ, ఉమ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం

**ఆలేరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** ఆలేరు నియోజకవర్గం నూతన ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ బీర్ల ఐలయ్య ఇటీవల అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడం తో ఆలేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం రోజున యాదగిరిగుట్ట ఎమ్మెల్యే



నివాసంలో ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సందుల సురేష్‌గౌడ్, యువజన నాయకులు దూడ మదుసుదన్, జూకంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న సంక్షేమపథకాలు అర్హులైన ప్రజలకు అందేలా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల పనితీరు,అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీ పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసి ప్రయాణం,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. అదేవిధంగా ప్రతి వారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజలనుండి వచ్చే వినతులను స్వీకరించి పరిష్కరించాలన్నారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి పదవి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి, ఇంఛార్జ్ ఎంపిడివో లావణ్య, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శంభులింగేశ్వరస్వామివారి కళ్యాణం

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో నల్లకట్టపై వేంచేసియున్న స్వయంభు సంతానకామేశ్వరి సమేత శంభులింగేశ్వరస్వామి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణతో అశేష భక్తుల నడుమ ఆలయ ఛైర్మన్ చిమట సైదులు ఆధ్వర్యంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంవద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్,ఎంపిపి గూడెపు శ్రీనివాస్‌లు ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ శంభులింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సిసిరోడ్డు నిర్మించేందుకు కావలసిన నిధులను నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపి నిధుల నుండి రూ. 4లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ మండల అధ్యక్షులు యరగాని గురవయ్యగౌడ్, యరగాని భిక్షంగౌడ్, సైదులు, నర్సింహారావు, శివాజీ, భక్తులు పాల్గొన్నారు.



## శివాలయంలో పోటెత్తిన భక్తులు

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**



కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా నేరేడుచర్ల పట్టణం, మండలంలోని శివాలయాల్లో భక్తులతో పోటెత్తాయి. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరఆలయం, మండలంలోని సోమప్ప దేవాలయం, దిర్శించర్లలోని శివాలయాల్లో ఆలయ పూజారులు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, అన్నంబొట్ల ఫణికుమారశర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు వేకువ జామునే పుణ్యస్నానాలు చేసి కార్తీక దీపాలు వెలిగించి అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసి పోయాయి. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, రాచకొండ శ్రీనివాసరావులు పర్యవేక్షించారు. నేరేడుచర్ల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ కొణతం చినవెంకటరెడ్డిని నేరేడుచర్ల శివాలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామ కోటేశ్వరరావు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష భిల్వార్చన

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్‌లోని శ్రీభీమలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా స్వామివారికి సహస్ర లింగార్చన,లక్ష బిల్వార్చనవైభవంగా నిర్వహించారు. వేకువజామునుండే మహాశివునికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు,నమక చమకాలతో అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి,ఆలయ ఛైర్మన్ బెల్లంకొండ అమర్‌గౌడ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,దేవాలయ అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

నాగార్జునసాగర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు వరం అని నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ కమలానెహ్రూ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 5లక్షల నుండి రూ. 10లక్షలకు నగదు పెంపుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారంలోఇ వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలు ఆయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ భీమా హామీలను నెరవేర్చడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కి సంబంధించిన అధికారులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆరోగ్యశ్రీలోగో పోస్టర్‌లను ఆవిష్కరించారు. అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొం దిన జైవీర్‌రెడ్డి ఆసుపత్రిలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనటానికి రావడంతో ఆయన వెంట అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రాజ్‌కుమార్, మాజీ జెడ్పిటిసి కర్ణాటక లింగారెడ్డి, గడ్డంపల్లి బ్రదర్స్ రవీందర్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, డాక్టర్ కృష్ణకుమారి, కమలా నెహ్రూ ఆసుపత్రి చీఫ్ మెడికలన ఆఫీసర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భానుప్రసాద్, డాక్టర్ అమృత్ నాయక్, డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ హరికృష్ణ, ఆరోగ్య మిత్ర శివ కుమార్, నందికొండ మున్సిపల్ కమీషనర్ ప్రభాకర్‌రెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, 6వవార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి, విక్రమ్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుకూరి రాంబాబు, రామకృష్ణారెడ్డి, చిన్ని, ఓబిసి సెల్ అధ్యక్షులు జంగన్న, దీకొండ వేణు, విగ్నేష్, రామ్మోహన్, ఓర్సు నరసింహారావు, కృష్ణ, తిరుపతి వెంకటేశ్వర్లు, శంకర్, బాలాజీనాయక్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రీశుని సేవలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామివారిని ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు.



ఆలయ అధికారులు ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి మాట్లాడారు. ఆ తర్వాత మండలంలోని సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుండి సైదాపూర్ సొంత గ్రామంలో ప్రజలను కలిసి ఆత్మీయంగా మాట్లాడారు. యాదగిరిగుట్టకు చేరుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను, అభిమానులను కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మాట తప్పని మడిమే తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం





## ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేశాం

### భువనగిరి నూతన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటైన రెండో రోజే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి తొలి సంతకం ఆరు గ్యారంటీలపైననే చేశారని, అందరి సహకారంతో భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళతామని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగేతో కలిసి భువనగిరి బస్ స్టాండ్‌లో మహిళలకు, విద్యార్థినులకు, ట్రాన్స్‌జెండర్లకు ఉచితంగా ఆర్‌టిసి బస్సులలో ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు చేయూత పథకాన్ని ప్రారంభిస్తూ బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన ఆరు గ్యారెంటీల పథకాలలో రెండో రోజే మహాలక్ష్మి, చేయూత రెండు గ్యారెంటీల మంచి కార్యక్రమాలను అమలు చేసుకున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు మేలు చేసే పథకమని, ఇందులో 1672 రకాల వైద్య సేవలు అందుతాయని తెలిపారు. మహిళలు చాలా కష్టపడతారని, కుటుంబానికి వారు ఎంతో శ్రమ ధారపోస్తారని, వారికి ఈ పథకాలతో కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. వైద్య రంగంలో ఇంకా మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వైద్య రంగంపై పూర్తి స్థాయి ఆలోచనలు చేసి మండల పరిధిలో కూడా సేవలు అందించేలా చేస్తామని తెలిపారు. రెవెన్యూ సమస్యలపై, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం పూర్తి ఆలోచన చేస్తుందని, భువనగిరి పట్టణంలో క్రీడల కోసం స్టేడియం త్వరలో ఏర్పాటు అవుతుందని, అలాగే రోడ్లు, బ్రిడ్జిలు, మౌళిక వసతులు, సాగునీటి కాల్వలను మెరుగుపరుస్తామని, అందరం కలిసి భువనగిరిని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ.. జిల్లాలో మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభించుకున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 5 లక్షల పరిమితిని 10 లక్షలకు పెంపుచేయడం జరిగిందని, ఆర్‌టీసీ బస్సులలో మహిళలకు, విద్యార్థినులకు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత ప్రయాణం కల్పించినందుకు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చిన్నా నాయక్ వివరిస్తూ.. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఆహార భద్రత కార్డు కలిగిన వారికి, వారి కుటుంబ సభ్యులకు వర్తిస్తుందని, ఆరోగ్య మిత్ర ద్వారా వారికి, వారి కుటుంబ సభ్యులకు వర్తిస్తుందని, ఆరోగ్య మిత్ర ద్వారా వీరికి వైద్య సలహాలు అందించడం జరుగుతుందని, జిల్లాలో 25 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో సేవలందించడం జరుగుతుందని, భువనగిరి చౌటుప్పల్, ఆలేరులో డయాలసిస్ సెంటర్లు సేవలందిస్తున్నాయని, 7973 మందికి ఇప్పటి వరకు సేవలందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి పి.అమరేందర్, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి..

### ఎంపిపి నల్లగాసు జాను యాదవ్



**దేవరకొండ, 11 డిసెంబర్, ప్రభాతవార్త :** అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళుతూ ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఎంపిపి నల్లగాసు జాను యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశంలో పలు శాఖలపై అధికారలు తమ నివేదికలను అందజేశారు. సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృధిపై సర్పంచులు, ఎంపిటిసిలు సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిద శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయని, అధికారులు స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని , పలుమార్లు గత సమావేశంలో అధికారుల దృష్టికి సర్పంచులు, ఎంపిటిసిలు తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో కరెంటు సమస్య తీవ్రంగా ఉందని అధికారులు స్పందించకపోవడంతో సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని సర్పంచులు సభాదృష్టికి తేగా సంబందిత అధికారులు పొంతనలేని సమాధానం ఇవ్వడంతో ఆవేధన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వివిద శాఖల అధికారులపై ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపిడివో ఆర్‌కె శర్మ, సర్పంచులు పాల్గొన్నారు.



## మంత్రి, ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మోత్కూరు కాంగ్రెస్ నేతలు

**మోత్కూర్ ప్రభాతవార్త :** సోమవారం మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మందుల సామెల్‌ని కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు, టౌన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా: ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

*కోదాడ రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోదాడ చరిత్రలో మును పెన్నడూ ఎవరూ సాధించని భారీ మెజార్టీతో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలోని అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు శ్రమించి అవిశ్రాంతంగా పోరాడి ప్రత్యర్థుల ఎత్తుగడలను తిప్పికొట్టారన్నారు. తన విజయంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలను సాధించేందుకు బడుగు బలహీన, మైనార్టీ వర్గాల అభివృద్ధికి, సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను రాబోయే 100 రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో కోదాడ నియోజకవర్గ ప్రజలకు రాజకీయాలకతీతంగా అన్ని సంక్షేమ పథకాలు అందించి వారి



సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని, కోదాడ పట్టణ, నియోజకవర్గంలో ఉన్న అభివృద్ధి నిరోధకుల, అవినీతిపరుల వికృత చర్యలను కఠినంగా అణచివేసి ప్రజాభివృద్ధికి అవిరళ కృషి చేస్తానని, నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, జబ్బార్, నల్లపాటి శ్రీనివాస్, మాతంగి బసవయ్య, షమీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంత వరకు ప్రజల పక్షాన పోరాడుతా

*కోదాడ రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని గత రెండు పర్యాయాలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా ప్రాణమున్నంత వరకు ప్రజల పక్షాన నిలబడుతానన్నారు. ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, వారిని కాపాడడంలో ముందుంటానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తూ అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ భాదపడవద్దని, అధైర్యపడొద్దని అండగా ఉంటానని ఆయన తెలిపారు. రాజకీయంలో గెలుపు, ఓటములు సహజమన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. 18 ఏళ్ల రాజకీయ జీవితంలో అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాటం చేశానని తెలిపారు. తన కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, కొండా సైదయ్య, శీలం సైదులు, చందు నాగేశ్వరరావు, కందిబండ సత్యనారాయణ, ఏలూరు వెంకటేశ్వరరావు, కస్తూరి నర్సయ్య, కుక్కడపు బాబు, గట్ల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, సొసైటీ చైర్మన్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి బస్ సౌకర్యం కల్పించాలని ఆర్టీసి ఎండి సజ్జనార్‌కు ట్వీట్

*మునగాల, డిసెంబర్ 11 ప్రభాతవార్త*

కోదాడ ఆర్టీసి డిపో నుండి కట్టకొమ్ముగూడెం, నర్సింహాపురం, ఆర్లగూడెం, కొండాపురం, బేతవోలు వరకు ఆర్టీసి బస్ సౌకర్యం కల్పించాలని అదే విధంగా నర్సింహాపురం నుండి ఆకుపాముల మీదుగా హైద్రాబాద్ వరకు ఆర్టీసి బస్ సౌకర్యం కల్పించాలని మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ సోమవారం ఆర్టీసి ఎండి విసి సజ్జనార్‌ను ట్విట్టర్‌లో కోరారు. నిత్యం ఎంతో మంది విద్యార్థులు, రైతులు, సామాన్య మధ్య తరగతతి మహిళలు ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలు బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మండల, జిల్లా కేంద్రం, రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌కు వివిధ పనుల నిమిత్తం వెళ్లాలన్న కనీస బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో సదరు రూట్లలో బస్ సౌకర్యం కల్పించి ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించాలని ట్విట్టర్‌లో సందేశం పంపినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆయా రూట్లలో బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

# తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీ ఎన్నిక

*మునగాల, డిసెంబర్ 11 ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పల్లె రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా గరిడేపల్లి నర్సయ్య, కార్యదర్శి కొలుకులపల్లి సంజీవ రావు, సంయుక్త కార్యదర్శి దాసరి వీరయ్య, కోశాధికారి అన్నె పెదవీరారెడ్డి, ఈసీ మెంబర్ గోపిరెడ్డి ధనమ్మలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరె రామకృష్ణారెడ్డి, నరాల రుక్మారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో అభిషేకాలు

*నడిగూడెం, డిసెంబర్ 11 ప్రభాతవార్త*



కార్తీక మాసంలో భాగంగా చివరి సోమవారం ఆలయాల్లో అభిషేకాలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పరమేశ్వరుడు, నాగేంద్రస్వామికి అభిషేకాలు చేపట్టగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. నడిగూడెం శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి దేవాల యాల్లో రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం శ్రీ కోదండ రామస్వామి, శివాలయాల్లో అభిషేకాలు చేపట్టారు. పంచామృతాలతో చేపట్టిన అభిషేకాలను కన్నులవిందుగా తిలకించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు దీపాలను వెలిగించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

*నడిగూడెం, డిసెంబర్ 11 ప్రభాతవార్త*

ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపి అన్నారు. హైద్రాబాద్‌లో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రకృతి వ్యవసాయ పితామహుడు పద్మశ్రీ డాక్టర్ సుభాష్ పాలేకర్‌ను గోపి కలిశారు. స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం, రైతు చైతన్య యాత్ర తన అనుభవాలను ఆయన పాలేకర్‌కు వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు మరింత అవగాహన పెంపొం దించుకుని వ్యవసాయంపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకునేలా వారిలో చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తానని గోపి అన్నారు.



పాలేకర్ కూడా ప్రకృతి వ్యవసాయ అభివృద్ధికి పలు సూచనలిచ్చారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*మునగాల, డిసెంబర్ 11 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన గట్టు కనకయ్య భార్య స్వరూప ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై మృతి చెందింది. కనకయ్య 1998-99 విద్యా సంవత్సరంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేశాడు. కనకయ్య మిత్రులు దాదాపు 70 మంది కలిసి రూ. 42 వేలు ఆర్థిక సహాయాన్ని సోమవారం కనకయ్య నివాసంలో అందజేశారు. కనకయ్యకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉన్నారు.

# 18,19 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయండి

## – మాదిగ జెఏసి ఇంఛార్జ్ మేడి చంద్రస్వామి పిలుపు

*మునుగోడు డిసెంబర్ 11 ప్రభాతవార్త*

కేంద్రప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేస్తూ మాదిగ జెఏసి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఈనెల 18,19న ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మునుగోడు మాదిగ జెఏసిఇంఛార్జ్ మేడి చంద్రస్వామి తెలిపారు. సోమవారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన హామీని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలోనే మాదిగలకు 12శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాలో మాదిగ విద్యార్థులు, మేధావులు, మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి దండు పరుశురాం, పందుల సురేష్, జీడిమడ్ల రమేష్, గంధం లింగస్వామి, చందపాక రామకృష్ణ, మేకల మహేష్, మేడి అంబేద్కర్, ఏర్పుల మహేష్, విక్రమ్, శ్రీకాంత్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వీరేశాన్ని సన్మానించిన ఎంపిడిఓలు

కట్టంగూర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త



నూతనంగా ఎన్నికైన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశాన్ని సోమవారం నకిరేకల్ పట్టణంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపిడిఓలు మరియు ఎంపిఓలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా పలువురు ఎంపిడిఓలు మాట్లాడుతూ నూతన ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి, ప్రజలకు అత్యుత్తమ సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, ఎంపిడిఓ పోరెళ్ళ సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌పర్వేజ్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల నిత్య అన్నదానం

నకిరేకల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త



నకిరేకల్ లోని పెద్ద చెరువు పక్కన పన్నాలగూడెంలో శ్రీశ్రీశ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన జనార్ధన్ చారి సునంద దంపతులు తదుపరి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రఘునందన్‌రెడ్డిస్వామి, ఆరాల వెంకన్నస్వామి, నారి రామచంద్రస్వామి, శేషరాజుపల్లి వీరస్వామి,దయాకర్‌స్వామి, గోపిశెట్టి గిరిస్వామి, రావిరాల మల్లయ్యస్వామి, జగదీష్ స్వామి, శ్రీనివాస్‌రెడ్డిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలి

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ ఆరుగ్యారంటీ పథకాల్లో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పేంచిన సందర్భంగా,పోస్టర్ ఆవిష్కరించి కార్యక్రమాన్ని సోమవారం నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ఈపథకాన్ని ప్రారంభించి కార్డుకలిగిన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, డిఎంహెచ్ఓ కొండల్‌రావు, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ఎంపిపిలు బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, జెల్లా ముత్తిలింగయ్య, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య,మాజీ సర్పంచి పన్నాల రంగమ్మరాఘవరెడ్డి, గాజుల సుకన్యశ్రీనివాస్‌గౌడ్, కొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మారుమోగిన హరిహరుల నామస్మరణలు





### శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో వైభవంగా కార్తీక పూజలు

కట్టంగూర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ఓం నమశ్శివాయ...హర హర మహాదేవ శంభో...శ్రీలక్ష్మీ నారాయణస్వామికి జై... జైబోలో సత్యనారాయణ స్వామికి జై అన్న నామ స్మరణలతో మండల కేంద్రమైన కట్టంగూర్ మారుమోగింది. కార్తీక చివరి సోమవార పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ఏకైక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంగా వాసికెక్కిన స్థానిక స్వామివారి ఆలయంలో సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభను సంత రించుకుంది. కార్తీక సోమవారం మాసశివరాత్రి సందర్భంగా తొలుత పరమశివునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలోని శివకోటి స్థూప లింగానికి పంచామృతాలతో అభిషేకాలుచేసి తులసీదళాలు, బిల్వదళాలతో అర్చించారు. అనంతరం మహా రుద్రహోమాన్ని జరిపించారు. ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ శశిరేఖా దంపతుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్య క్రమాలను నిర్వహించారు. రుద్రహోమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివుని స్మరించుకున్నారు. పవిత్ర కార్తీక మాసంలో రుద్ర హోమం చేస్తే పరమేశ్వర కటాక్షం ప్రాప్తిస్తుందని ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను ఆచరించారు. కార్తీక మాసంలో సత్యనారాయణ స్వామి వారి వ్రతాన్ని చేస్తే సకల అభీష్టాలు నెరవేరుతాయని ప్రాచుర్యంలో ఉండడంతో భక్తులు వ్రత కార్య క్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనం తరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం గోధూళి వేళ ఆలయ ప్రాంగణంలో భక్తుల జయజయ ద్వానాల మధ్య శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వ హించారు. ఆది దంపతుల కళ్యాణ కృతవును కనులారా వీక్షించి భక్తజనులు పులకించిపోయారు. అనంతరం ఆకాశ దీపాన్ని పైకెత్తి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అరటి, కొబ్బరిమట్టలు,మామిడి తోరణాలతో కనువిందుగా అలంకరించారు. ఈకార్యక్రమాల్లో ఇల్లందుల కృష్ణ మూర్తి మనెమ్మ, ఇల్లందుల రామ్మూర్తిసంధ్య, రాపోలు వెంకటేశ్వర్లులక్ష్మి, రెడ్డిపల్లి సైదులు సైదమ్మ, గుండు వెంకన్న స్వరూప,చేగోని సైదులు లక్ష్మి, కడవేరు మల్లికార్జున్ కృష్ణవేణి, చేగోని చంద్రయ్యవెంకటమ్మ, కోమటి భాస్కర్ పారిజాత, దేవులపల్లి శ్రీహరి దంపతులతో పాటు కొత్త శోభ,బండారు నాగమ్మ, కొంపెల్లి మంగమ్మ, మీలా సంతోషి, కోమటి సుశీల,పిల్లల మర్రి వజ్రమ్మ,జెల్లా ఇందిరమ్మ,లింగంపల్లి కల్పన, శ్రీపాద లలిత, రమ్య, పిల్లలమర్రి భవాని, కాపుగంటి గోపి,బండారు అరుణ్ కుమార్, ఒరుగంటి హరిబాబు, ఒరుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా - ఎమ్మెల్యే

### గ్రామ అభివృద్ధికి సహకరిస్తా

నార్కట్‌పల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.సోమవారం ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, దేవాలయ కార్యనిర్వహణాధికారి నవిన్, ఇంచార్జ్ ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు శాసన సభ్యులుగా ఎన్నికైన వేములను కలిసి స్వామి వారి ఆశీస్సులు, శేష వస్త్రములు, తీర్ధ ప్రసాదములను అందజేశారు.

**చెర్వుగట్టు గ్రామ అభివృద్ధికి సహకరిస్తా :** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయం ఉన్న చెర్వుగట్టు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి క్షేత్రాన్ని దర్శించుకోడానికి వచ్చే భక్తులకు అన్ని వసతులను కల్పిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.సోమవారం గ్రామ మాజి సర్పంచ్ నేతగాని కృష్ణ,గడుసు శశిధర్ రెడ్డిల ఆధ్వర్యంలో



గ్రామస్థులు గ్రామనాయకులు ఆయనను శాలువాలతో సన్మానించి ఎమ్మెల్యే పదవి చేపట్టడంపట్ల శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో వారాల రమేశ్, రేగట్టె రాజశేఖర్ రెడ్డి, నవీన్ రెడ్డి,మల్గ శంకర్, నర్సిరెడ్డి,పున్న యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నార్లగుట్టలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మాంద్ర గ్రామశివారులో నేలపై ఉన్న శ్రీ ఉత్తరగిరి కరుణా లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నార్లగుట్టలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములను అర్చకులు ఉత్తరపల్లి నరసిహ్మాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో మల్లెబోయిన రమేశ్ రాజేశ్వరి, నూకల సంతోష్, పావని, రెముడాల ఐలయ్య పార్వతమ్మ, నూకల అంతయ్య అండాలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కార్తీక మాసం శివ స్వాములు పల్లకితో ఊరేగింపు

తుంగతుర్తి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:



తుంగతుర్తి మండల కేంద్రంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా శివస్వాములు పల్లకితో ఊరేగింపు చేయడం జరిగింది. డప్పు, చప్పుళ్లతో ఊరేగింపు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తదానంతరం శివాలయంలో హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారయణదాసు, నర్సయ్య, నాగయ్య, వెంకన్న, దశరథ, విజయ్‌తోపాటు గురుస్వాములు, కన్యస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## స్వామివారికి ఘనంగా పంచామృత అభిషేకాలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 11 (ప్రభాతవార్త



కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా హుజూర్‌నగర్‌లోని విఘ్నేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని పట్టువస్త్రాలతో అలంకరించి ఘనంగాపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట మట్టితో తయారు చేసినటువంటి శ్రీభవాని శంకరస్వామివారికి ఆలయ అర్చకులు కొడవటికంటి శివశర్మ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. తెల్లవారుజామునుండే భక్తి శ్రద్ధలతో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పశ్య శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండా రమేష్, కోశాధికారి తండు సైదారత్నం, ఉపాధ్యక్షులు ఒరుగంటి నాగేశ్వరరావు, వెంకటనారాయణ, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, పద్మ, ఉమ, భక్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండలంలోని కూరెళ్ల గ్రామంలో సోమవారం పేద కుటుంబానికి చెందిన భాషబోయిన మల్లయ్య చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భాషబోయిన ఉప్పల యాదవ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.5వేలు ఆర్థిక సాయం ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, జిల్లా నాయకులు ఉప్పల నరసింహ, ప్రధాన కార్యదర్శి గడ్డం సురేష్, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరెళ్ళ మచ్చగిరి, నాయకులు కన్నబోయిన శంకరయ్య, హనుమంతుల కుమార్, ఎడ్ల నర్సి రెడ్డి, కంబాలపల్లి రాములు, భాషబోయిన ఎల్లయ్య, నర్రంల రాజమల్లు, భాషబోయిన చంద్రయ్య, ఐలయ్య, మల్లయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ శివపార్వతుల కళ్యాణం

### -సామూహిక వ్రతాలు, పల్లకి సేవ


రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని అత్యంత మహిమగల అతి పురాతన శ్రీరామకృష్ణ సాయి మందిరంలో సోమవారం విశేష పూజలు భక్తజనుల సందోహం మధ్య జరిగాయి. ఉదయం నుండి రాత్రి వరకు పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మరియు రామేశ్వర్ దాస్ అర్చక స్వాములు పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం అనంతరం పల్లకి సేవ, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు, అన్నప్రసాద పూజలు, వడిబియ్యం సమర్పణ, ఉసిరి, తులసి చెట్లకు పూజలు, దీపారాధన, మంత్రపుష్పం, నీరాజనం, దాతలకు సత్కారం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు వచ్చని తోరణాలతో అందంగా అలకరించారు. దేవతామూర్తులకు ప్రత్యేక ఆభరణాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనులకు అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేశారు. తీర్థ, ప్రసాదాలు అందజేశారు.



## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్లు

నాగార్జునసాగర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా జైవీర్‌రెడ్డి గెలిచిన సందర్భంగా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ మంగ్తా నాయక్, 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ సోమవారం ఆయనకు కమలా నెహ్రూ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటక లింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, మధుకూరి రాంబాబు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచుల ఫోరం నూతన కమిటి ఎన్నిక

దేవరకొండ,11 డిసెంబర్,ప్రభాతవార్త:




దేవరకొండలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన దేవరకొండ మండల సర్పంచుల సంఘం ఎంపిపి నల్లగాసు జాను యాదవ్ సమక్షంలో సర్పంచుల సంఘం కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రతావత్ నర్స నాయక్, ఉపాధ్యక్షులుగా జూలూరి ధనలక్ష్మి, జనరల్ సెక్రటరీ రమావత్ పద్మ, కావటి ఆంజనేయులు, కోశాధికారిగా ఎనిమల నిర్మల, మాచర్ల అంజయ్య, దిప్లా నాయక్, కార్యదర్శులుగా కిన్నెర యాదయ్య, నేనావత్ గోపాల్ నాయక్, నోముల లక్ష్మీశ్రీ, కార్యవర్గ సభ్యులుగా కొర్ర సుశీల, నేనావత్ బుజ్జి , నోముల మల్లేష్, గౌరవాధ్యక్షులుగా మూడవత్ నాగరాజు, ముఖ్య సలహాదారులుగా కదారి అయ్యన్నలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటా - ఎమ్మెల వేముల

### రాష్ట్ర అభివృద్ధి వ్యాపారస్థులతోనే

నార్కట్‌పల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించిన వర్గాల్లో ఆర్యవైశ్యులు కూడా ఒకరని వారి సహకారానికి ఎప్పుడూ రుణపడి ఉంటామని, నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాభివృద్ధికి ఆర్యవైశ్యులు ఎంతగానో సహకరిస్తున్నారని ఆయన అన్నారు. సోమవారం నార్కట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్యులు ఆయనను కలిసి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడంతో పాటు తెలంగాణలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా ఆయనను కలిసి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని, వారికి ఎటువంటి సమస్యలు వచ్చిన తనను నేరుగా కలుసుకోవచ్చని ఆయన అన్నారు. వ్యాపారస్థులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య నాయకులు, వ్యాపారస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పరమశివుని అభిషేకములు

### కార్తీకమాసోత్సవాలలో భాగంగా అమ్మవారికి ఒడిబియ్యం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసోత్సవాలను గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర ఆలయంలో గత నెల రోజులు గా ప్రాత: సంధ్యాకాలాలలో స్వామి వారికి ప్రత్యేక పంచామృతాభిషేకములు, కార్తీక దీపారాధనలు నిర్వహిస్తున్నారు. ఈ మాసం చివరి సోమవారం సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక అభిషేకార్చనల అంతరం ఆలయంలో కొలువుదీరిన అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు మహిళలు. స్వామి అమ్మవార్లను నిష్ఠగా ప్రార్థించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే అనుకున్న పనులు తప్పక నెరవేరుతాయని ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అన్నారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు, గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బెల్టుషాపులను వెంటనే తొలగించాలి - పురం సంతోష్

నార్కట్‌పల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త



రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్టుషాపులను నిర్వహిస్తున్నారని, గత ప్రభుత్వ పాలనలో మద్యం షాపులు లెక్కలేనన్ని పుట్టుకొచ్చాయని వాటిని వెంటనే తొలగించాలని మన టీఆర్ఎస్ జాతీయ నాయకులు పురం సంతోష్ కుమార్ సోమవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యంగా నల్లగొండ జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గంలో దారుణంగా ప్రతి మండలం, పట్టణ , గ్రామస్థాయిలో బెల్టు షాపులను ఊరికి కిలో మీటర్ దూరంలో ఉండేలా చూడాలని తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బెల్టు షాపులను తెలంగాణ సీఎం అనుముల రేవంత్ రెడ్డి ఆబ్కారీ పోలీస్ ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

## సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణనుఅడ్డుకుంటాం

### - ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3, బేస్ వర్క్‌షాప్‌లో యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ముందుగా వివిధ యూనియన్ల నుంచి ఆకుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో చేరిన 200 మందికి ఆయన ఐఎన్‌టియుసి కండువా కప్పి సాదారంగా యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణి మనుగడ సాధించాలంటే ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గడియారం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో కార్మికుల పక్షాన పోరాడే ఐఎన్‌టియుసినే గెలిపించాలని అన్నారు. కార్మికుల సొంత ఇంటి కల నెరవేరాలన్న, పెర్క్స్ మీద ఇన్‌కంట్యాక్స్ మాఫీ కావాలన్న, కొత్త బొగ్గు గనులు ప్రారంభం అయి నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న, లంచాలు లేకుండా కారుణ్య నియామకాలు పొందాలన్న కార్మికుల పక్షాన నిరంతరం పోరాడే ఐఎన్‌టియుసికి ఒక అవకాశం కల్పించాలని కోరారు. నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి, ఎప్రసాద్, వంగ లక్ష్మీపతి గౌడ్, అక్బర్ అలీ, అక్రం, శంకర్ నాయక్, వికాస్ కుమార్ యాదవ్, వడ్డెపల్లి దాస్, సంపత్ రెడ్డి, ఎట్టం క్రిష్ణ, లింగమూర్తి, మార్కండేయ, దశరథం, ప్రభాకర్, సత్యనారాయణ, రాములు, లక్ష్మణ్, ఆకుల రాజిరెడ్డి తదితరులున్నారు.



# అసత్య ప్రచారాలు మాని.. అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



నర్సంపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వంపై, గత ఎమ్మెల్యేగా నేను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులపై కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుత ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు మాని అభివృద్ధిపై దృష్టిపెట్టాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పెద్ది మాట్లాడుతూ మిమ్మల్ని అందరిని ఆత్మీయంగా పలకరించడం కోసమే ఈ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నా కోసం రాత్రింబగళ్ల కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో మనం గెలవలేదని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు. ఉన్న పథకాల కంటే, కొత్త పథకాలు, గ్యారంటీలు గొప్పగా ఉంటాయని చేసిన ప్రచారమో లేక దుష్ప్రచారం వల్ల ఈ సారి మనకు అవకాశం రాలేదన్నారు. అయినా మనకు పోరాటాలు, గెలుపులు ఓటములు కొత్తేమీ కాదన్నారు. గత 2018 ఎన్నికల్లో కేసిఆర్ ఆశీస్సులతో మీ అందరి దీవెనెలతో ఒక్కసారి గెలిచి అనేక నిధులు తెచ్చా. మీ బిడ్డగా మీలో ఒకడిగా నేను పడ్డ కష్టం ఏంటో, నేను తీసుకువచ్చిన పథకాలు ఎంటో మీ అందరికి తెలుసన్నారు. కేసిఆర్‌ను ఒప్పించి మెప్పించి ప్రత్యేకంగా నర్సంపేట నియోజకవర్గ రైతుల కొరకు 50 శాతం సబ్సిడీ కింద వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రూ.75 కోట్ల నిధులను రాజకీయాలకతీతంగా తీసుకొచ్చిన నికార్సైన నాయకుడిని నేనన్నారు. నేను తెచ్చినవన్ని దొంగ జీవోలని మీ స్వంత మండలమైన చెన్నారావుపేట, కాంగ్రెస్ పార్టీతో నాపై కేసు పెట్టించావు.. ఇంత దిగజారుడు రాజకీయాలు కొత్త ఎమ్మెల్యేకు తగవన్నారు. ఇలాంటి బుద్దిలేని నాయకులకు కొత్త ఎమ్మెల్యే, తన వెంట తిప్పుకొని వారం రోజులకే చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ప్రభుత్వం ఎక్కడైనా దొంగ జీవోలు ఇస్తదా? ఇప్పుడు ప్రభుత్వం మీదే కదా.. నీకు దమ్ముకంటే వ్యవసాయ శాఖ మంత్రితో సమీక్ష పెట్టు, స్థానిక జిల్లా కలెక్టర్‌తో రివిఖ్యు పెట్టు.. దొంగ జీవోలైతే మీ కాంగ్రెస్ పార్టీ రైతులకు లబ్ధి ఎలా జరిగింది. సబ్సిడీ ఎలా వచ్చింది. కనీసం ఇంగీత జ్ఞానం ఉండాలి కదా అన్నారు. మరి వాళ్లపై కూడా కేసు పెడతారా? సమీక్షించే అధికారం ఉన్నప్పటికి ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం కొత్త ఎమ్మెల్యేకు తగదున్నారు. లబ్ధి పొందిన విశ్వాసం, కృతజ్ఞత లేకుండా వచ్చిన 700 కోట్ల నిధులను వెనకకు పంపే కుట్ర చేస్తారా అని ప్రశ్నించారు. మరో 20వూల మంది రైతుల నోటి దగ్గర బుక్కను కాలరాసి ఈ పథకాన్ని ఆపాలని చేస్తున్నారన్నారు. మీ అసమర్థతను ఈ విధంగా కనబరుస్తున్నారా? ఇది ఆగితే మాత్రం నర్సంపేట నియోజకవర్గంలో రైతు ఉద్యమాలు మొదలవుతాయి. ఒక ప్రాజెక్టు వెనక్కి పోయిన, ఒక్క రూపాయి ల్యాప్స్ అయినా కాంగ్రెస్ వెంట పడతాం... ప్రజాక్షేత్రంలో నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట క్లస్టర్ బాద్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులపై బాలబాలికలకు అవగాహన సదస్సు




నర్సంపేట. డిసెంబర్ 11, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంకృషి సోషల్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో సోమవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పౌరుడు మానవ హక్కులపైన అవగాహన కలిగి ఉండి హక్కుల ఉల్లంఘన జరుగకుండా హక్కుల పరిరక్షణ కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. మానవ హక్కులు ప్రధానంగా స్వేచ్ఛా హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు, జీవించే హక్కు స్వాతంత్ర్యపు హక్కులను కలిగి ఉంటారని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, ఉపాధ్యాయ సిబ్బంది రవి, వాణి, నిర్మల, స్వరూప, విజయలక్ష్మి, శౌరి, ఫిజికల్ డైరెక్టర్ స్వామి మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

**నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో..**

పట్టణంలో నేషనల్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డా.పి.సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని వరంగల్ జిల్లా అధ్యక్షులు ద్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయిలినేని శ్రీనివాస రావు మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా సభ్యులకు అభినందనలు తెలియజేశారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంస్థ కల్పించినటువంటి హక్కులను కాపాడడం కొరకు సంస్థ ఎల్లప్పుడు ప్రజల మధ్యలో ఉండి పోరాటం చేస్తుందని తెలిపారు. మన సంస్థ దృష్టికి ఎల్లప్పుడు ప్రజల మధ్యలో ఉండి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలిపెల్లి గంగాప్రసాద్, రాష్ట్ర యూత్ వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షులు బేతి విశ్వబిందు, భూక్య భద్రునాయక్, ప్రధాన కార్యదర్శి చెన్నూరి రవికుమార్, మహిళా నాయకురాలు మోడెం మౌనిక రాజేందర్, ఈసి మెబర్లు మద్దెల శ్యామ్, గోవగాని నాగరాజు, గుండు నాగవెంకటవరప్రసాద్, జాటోతు యాకుబ్, మర్రి క్రాంతికుమార్, కర్రి శివాజీ, కాసుల లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖోలో జాతీయ స్థాయికి ఎంపికైన మల్లంపల్లి విద్యార్థిని

దుగ్గొండి, డిసెంబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ హైస్కూల్ పాఠశాల విద్యార్థిని జి.సాయితేజ ఖోఖోలో జాతీయ స్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రమ్మ అన్నారు. సోమవారం విద్యార్థినిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 15, 16, 17 తేదిల్లో మెదక్ జిల్లాలో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ ఖోఖో బాలికల పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో 13, 14, 15, 16, 17వ తేదిల్లో జాతీయ స్థాయి ఖో ఖో పోటీల్లో పాల్గొంటారని పీఈటీ వీరగోని స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలతో శారీరక దారుడ్యం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. క్రీడలు భవిష్యత్‌లు మంచి మార్గాలను చూపిస్తుందన్నారు. విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్క రమేష్, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, ఎంఎన్‌వో ఎస్.వెంకటేశ్వర్లు, ఖోఖో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జంగ రాఘవరెడ్డి, తోట శ్యాంప్రసాద్, ఉపాధ్యాయులు రాధారాణి, కృపాల్, రావుల దేవేందర్, మహేందర్, శ్రీనివాస్, సుధాకర్, రఘునాథం, కిషన్, నాగరాణి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నల్లబెల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని నల్లబెల్లి కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా నర్సంపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రియతమ నాయకులు నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యుడు దొంతి మాధవరెడ్డిని హన్మకొండలోని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## శివాంజనేయస్వామి దేవస్థానంలో పర్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త



పట్టణంలోని కాశీవిశ్వేశ్వర రామాంజనేయస్వామి దేవాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో మాస శివరాత్రి సందర్భంగా శివాలయంలో పార్వతి పరమేశ్వర కళ్యాణం అవధాని వేములపల్లి నిశాంత్‌శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ సంధ్యా దంపతులు, పబ్బా సుదర్శన్ పుష్పలీల దంపతులతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుడిని పరామర్శించిన నర్సంపేట పిసిసి సభ్యుడు రంజిత్‌రెడ్డి

నెక్కొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త



నెక్కొండ మండలానికి చెందిన ఎంఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు.

# మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తా

**-హుజురాబాద్ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తా..**
**-కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి**
**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో నా అభ్యర్థనను మన్నించి, మీ బిడ్డగా భారీ మెజార్టీతో గెలిపించిన హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఓటర్‌కు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు హుజురాబాద్ ఎమ్మెల్యేగా చేతులు జోడించి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మీ నమ్మకా లను వమ్ముచే యకుండా అందరిని కలుపుకుని పనిచేస్తా.. హుజురాబాద్ అభివృద్దే లక్ష్యంగా ముందుకెళ్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సోమవారం జమ్మికుంటలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు తనపై ఏ నమ్మకంతోనైతే నన్ను గెలిపించుకున్నారో.. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. నియోజకవర్గానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేలా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వంలో లేనప్పటికి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు అన్న.. అంటే నేనున్న అంటూ.. ప్రతి గడపకు తిరుగుతానని అన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలేదని నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు అధైర్యపడవద్దన్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం, మీరు ఎలా కష్టపడ్డారో.. రాబోయే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల కోసం అందరం కలిసికట్టుగా అలానే కష్టపడి మీ అందరిని గెలిపించుకుంటానని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తూచతప్పకుండా అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా ఎన్నికల అనంతరం చేపడతానన్న సంక్షేమ కార్యక్రమాలన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు ఇస్తానన్న రైతుబంధుతో పాటు పండిన పంటలకు బోనస్‌ను, అమ్మకాలు, కొనుగోళ్ల సమయంలో వెంటనే రైతులకు అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి తూచ తప్పకుండా ప్రతి హామీని అమలు చేసే దిశగా ముందుకు అడుగులు వేయాలని కౌశిక్‌రెడ్డి సూచించారు. సమావేశానికి ముందు తొలిసారిగా వచ్చిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి మున్సిపాలిటీ పాలకవర్గం పక్షాన పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, పొల్సాని మనోహర్‌రావు, తోట లక్ష్మణ్, అయ్యుబ్, బత్తుల పాండులతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో.. చివరి సోమవారం పొటెత్తిన కార్తికశోభ..

**భక్తిశ్రద్ధలతో దీపాదానాలు.. అన్నదానాలు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



సృష్టిలో అన్ని మాసాలకెల్ల కార్తికమాసాన్ని వేదాలలో, పురాణాలలో పరమపవిత్ర మాసంగా కొనియాడుతారు. సోమవారం ఈ కార్తిక మాసంలో చివరి రోజు కావడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, కమలాపూర్, వీణవంక మండలాల పరిధిలోని గ్రామాలలో ఉదయం నుండి రాత్రి వరకు ఎక్కడ చూసిన శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుండే భక్తులు దేవాలయాలకు నవవిధ అభిషేకాలు చేయడానికి ఆలయాల వద్ద బారులు తీరారు. కార్తిక దామోదరినికి కార్తిక దీపాలు వెలిగించి, మహిళలు, యువతులు, పురుషులు మొక్కులు చెల్లించు కున్నారు జమ్మికుంట పట్టణంలోని విశ్వేశ్వర ఆలయం, ఆబాది జమ్మికుంటలోని మహాలింగేశ్వర ఆలయం, ఇల్లందకుంటలోని శివాలయం, హుజురాబాద్‌లోని శివాలయం, చెల్పూర్ లోని పురాతన మహాదేవుని ఆలయం (శివాలయం)లో అనేక చోట్ల ఈశ్వరునికి (పరమశివునికి) ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. దేవాలయాల ముందు పెద్ద ఎత్తున కార్తిక దీపాలు వెలిగించారు. మహిళలు పెద్ద సంఖ్యలో బ్రాహ్మణులకు కార్తిక దీపదానాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. జమ్మికుంట విశ్వేశ్వర ఆలయంలో కార్తిక చివరి సోమవారం కావడంతో అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అనాథలకు బువ్వదానం.. యాడాది గడిచింది.. దాతలు చేయూతనివ్వండి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





సృష్టిలో అన్ని దానాలకన్న అన్నదానం గొప్పది అంటారు మన పెద్దలు.. అక్షరాల కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి (శివాలయం)లో గత యాడాది కాలంగా ఈ సృష్టిలో నా అనేవారు ఎవ్వరులేని ఆభాగ్యులు, అనాథలు, వృద్దులు, ఏ దిక్కులేనివారికి ఈ ఆలయంలో అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో రోజుకు 150-200మంది అనాథలకు అన్నదానం (బువ్వదానం) కార్యక్రమాన్ని చేపట్టి దిగ్విజయంగా నేటితో సంవత్సర కాలం పూర్తిచేసిన నిర్వాహకులకు పట్టణంలోని పలు సామాజిక సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు కృతజ్ఞతలు తెలిపారు. ఆనాడు కరోనా వ్యాధి ప్రబలిన కష్టకాలంలో అన్నపూర్ణ సేవా సమితి నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మరింత మనస్సును గొప్పగా చేసుకుని, జమ్మికుంట పట్టణంలోని రైల్వేస్టేషన్, ఆర్టిసి బస్టాండ్, గాంధీచౌక్, అంబేద్కర్‌చౌక్ దేవాలయాల కూడళ్లలో ఏ దిక్కులేకుండా నిత్యం యాచకవృత్తి చేసుకుని జీవించే వారిని గుర్తించి, ప్రతినిత్యం వ్యక్తిగత పరిశుభ్రతతో విశ్వేశ్వర ఆలయంలో మధ్యాహ్నం 12.00గంటల నుండి 2గంటల లోపు వచ్చి నిత్య భోజనం ఆరగించాలని ఆనాడు యాచకులకు సేవాసమితి సూచనలు చేయడంతో యాడాదికాలంగా పట్టణంలోని అన్ని వర్గాల దాతల సహకారంతో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం తమకు సంతృప్తిగా ఉందని నిర్వాహకులు వెల్లడించారు. వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో చేతిలో చిల్లిగవ్వలేని.. నిల్వ నీడలేని నా అనే ఏ దిక్కులేని అభాగ్యులకు అన్నింటికి మేమున్న మంటూ.. అనాథలకు అన్నదానం, వస్త్రదానం చేస్తూ ఈ పట్టణంలో ఎవరి కడుపులో ఆకాలితో మాడకుండా అన్నదానాన్ని కొనసాగిస్తున్న అన్నపూర్ణ సేవా సమితి సభ్యులకు సర్వత్ర హర్షధ్వానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అభాగ్యులకు ఈ నిత్య అన్నదానం కార్యక్రమం కొనసాగించేందుకు దాతలు వస్తురూపేన, నగదు రూపేన ముందుకు వచ్చి వారే స్వయంగా వారి చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం నిర్వహించాలని నిర్వాహకులు వార్షికోత్సవం సందర్భంగా దాతలకు విజ్ఞప్తి చేసారు.

# బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలి..బడి బయట పిల్లల సర్వే..

**-ఎంఈవో రామ్ కిషన్ రాజు**

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వే ప్రారంభించారు. విద్యార్థుల సర్వేను 100 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, బడి బయట పిల్లలు బడిలో ఉండేలా చూడాలని, విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సోమవారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని మండల ఎంఈవో రామ్ కిషన్ రాజు, క్లస్టర్ రిసోర్స్, పర్సన్స్ ఏ. సుభాష్, పి. శ్రీనివాస్, కె. కరుణలు ఈ సర్వేను ప్రారంభించారు. ఈనెల 11వ తేది నుంచి కొనసాగుతున్న ఇంటింటి సర్వేలో భాగంగా ఇంటింటికి తిరిగి పాఠశాలలకు రాని విద్యార్థుల వివరాలు సేకరిస్తున్నారు. బడికి వెళ్ళని బడి ఈడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. తద్వారా పిల్లలంతా పాఠశాలల్లో చేరేలా చర్యలు చేపడుతున్నారు. ఆరు నుండి 14 సంవత్సరములు, 15 నుండి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులను గుర్తించి వారి వయసుకు తగ్గట్టు తరగతులలో ప్రవేశాలను కల్పించడం జరుగుతుంది. గతంలో 6 నుండి 14 ఏళ్ళ లోపు వారిని నమోదు చేయగా, గతేడాది ప్రత్యేకంగా 15 నుంచి 19 ఏళ్ళ లోపు ఉండి ఉన్నత విద్యఆపేసిన వారిని సైతం సర్వేలో గుర్తించి ఉన్నత విద్య అభ్యసించుటకు ఆయా తరగతులలో ప్రవేశాలను కల్పించడం జరుగుతుంది. ఈ సర్వేలో విద్యార్థుల వివరాలను గుర్తించి ప్రబంద్ పోర్టర్‌లో నమోదు చేయవలసి ఉంటుంది. ఈ సందర్భంగా విద్యాహక్కు చట్టం ప్రకారం బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి. బడీడు పిల్లలను బడికి పంపిస్తూ బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు తోడ్పాటునందిస్తే అక్షరాస్యత శాతం పెరుగుతుంది. బడీడు పిల్లల చేత పనులు చేయించడం చట్ట ప్రకారం నేరం, స్థానిక ప్రజా ప్రతినిధులు తోడ్పాటునందిస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని ఎంఈవో రామ్ కిషన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామ్ కిషన్ రాజు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ సుభాష్, శ్రీనివాస్, కరుణ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా మహకవి సుబ్రహ్మణ్య భారతి జయంతి వేడుకలు..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శ్రీ సర స్వతి మందిర్ లో మహా కవి సుబ్రహ్మణ్య భారతి జయంతి వేడు కలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రీ సరస్వతి మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మహాకవి సుబ్రహ్మణ్య భారతి జయంతి వేడుకల సందర్భంగా భారతీయ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తెలుగు, హిందీ ఆంగ్ల భాషల్లో పాటలు పాడారు. అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా చిప్పబత్తుల శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమం విశిష్టత గురించి చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు గుండా తిరుపతయ్య ఆచార్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ పాల్గొన్నారు.

# 'మహాలక్ష్మి పథకం'తో ఉపాధి కోల్పోతున్నాం..

**-కోనరావుపేటలో ఆటో కార్మికుల ధర్నా**
**-తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత**

కోనరావుపేట,ప్రభాతవార్త

మహాలక్ష్మి పథకంలో ఆటో కార్మికులందరం ఉపాధిని కోల్పోతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలో మండల ఆటో కార్మికులు బస్టాండ్ ప్రాంతంలో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో పూర్తిగా ఉపాధిని పోవడంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. మండలంలో 500 వంద కార్మికులం ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామని, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పూర్తిగా ఉపాధి పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు వెంటనే ఉపాధి మార్గాలు చూపాలని, ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.15 వేలు జీవన భృతి కల్పించాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తమ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి,శ్రీనివాస్, పర్శరాములు,రమేష్, తదతరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో మాజీ ఉప సర్పంచ్ మృతి

**- బండపల్లిలో విషాద ఛాయలు**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ విడిసి చైర్మన్ కొండ బాలకృష్ణ గౌడ్ (47) గుండెపోటుతో అకాల మరణం చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. బాలకృష్ణ గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. గుజరాత్ వెళ్లేందుకు పెద్దపల్లి రైల్వే స్టేషన్‌కు ఆదివారం రాత్రి వెళ్లగా ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలిసిన అక్కడి వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని శవానికి సోమవారం పోస్టు మార్టం నిర్వహించి, స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య రేణుక, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. బాలకృష్ణ గతంలో ఆంధ్రప్రభ విలేఖరిగా కూడా పని చేశారు. అందరితో కలుపు మెలుపుగా ఉండే బాలకృష్ణ అకాల మరణం గ్రామస్తులను కలిచివేసింది. బాలకృష్ణ శవయాత్రలో జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచ్ న్యాత విజయ్ జార్జి, మాజీ జడ్పిటిసి లింగారెడ్డి, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, ఎనగంటి శంకర్, ముస్కు పద్మ, మల్లారెడ్డి, కటుకం మల్లేశం, ఎండి.అజీం, గౌతం రాజు, అబ్బగోని శంకర్ గౌడ్, కొండ లక్ష్మణ్ గౌడ్, గద్దం శ్రీనివాస్ రెడ్డి, కాసారపు గంగాధర్, లింగంపల్లి బాబు, మల్యాల గంగ నర్సయ్య, సీనియర్ పాత్రికేయులు గద్దం సత్యనారాయణ రెడ్డి, గద్దం తిరుపతి రెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్‌తోపాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరంలో రైతు మృతి..

**-మామిడిపల్లిలో విషాదం**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన తిపిరెడ్డి లక్ష్మారెడ్డి(52)అనే రైతు డెంగ్యూ జ్వరంతో మృతి చెందాడు. బంధువులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మారెడ్డికి గ్రామంలో తనకున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత నెల 30న జ్వరం రావడంతో వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరాడు. అక్కడి వైద్యులు పరీక్షలు చేసి, డెంగ్యూ జ్వరం వచ్చినట్టు లక్షణాలను గుర్తించారు. ఈ క్రమంలో శనివారం జ్వరం మరింత తీవ్రం కావడంతో మెరుగైనా వైద్యం కోసం అక్కడి నుండి కరీంనగర్‌కు తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్న తరుణంలో గుండెపోటు వచ్చినట్లు వైద్యులు తెలిపారని చెప్పారు. దీంతో అక్కడే లక్ష్మారెడ్డి మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. బాధితునికి భార్య కమల పక్షవాతంతో బాధపడుతుండగా, ఇద్దరు కూతుళ్లు మౌనిక, శిరీషలు ఉన్నారు. దీంతో పెద్ద కూతురు మౌనిక తండ్రికి తలకొరివి పెట్టిన సంఘటన చూసి పలువురు కంట తడి పెట్టుకున్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబం రోధనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అంజన్న సన్నిధీలో ఎమ్మెల్యే పూజలు

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్ కుమార్ సోమవారం శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఎన్నికలకు ముందు సంజయ్ కుమార్ కట్టిన ముడుపును చెల్లించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్యలో ముగిసిన మెగా స్పోర్ట్స్ మీట్ 2కె23...

తిమ్మాపూర్,ప్రభాతవార్త:




మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా జరుగుతున్న మెగా స్పోర్ట్స్ మీట్ 2కె23 సోమవారంతో ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీరారోగ్యానికి దారుడ్యాన్ని పెంచుతాయని అన్నారు. ప్రిన్సిపాల్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వారం రోజులుగా క్రీడా పోటీలు పండుగ వాతావరణం తలపించాయని అన్నారు. అనంతరం క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాం నర్సింహమరెడ్డి, పారువెల్ల రామరావు, గొంటి రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మూడు గేదెల మృతి



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని తిమ్మనకుంట కట్టపై మూడు గేదెలు విద్యుత్ షాక్‌కు గురి మృతి చెందాయి. బాధితుడు అరటి కొమురయ్య తెలిపిన వివరాల ప్రకారం బదనపల్లి గ్రామం నుంచి సారంపల్లి తిరుమణికుంట వైపు గేదెలను మేతకు తీసుకువెళ్లగా, విద్యుత్ వైర్లు కిందకు ఉండటాన్ని గమనించక అటుగా గేదెలను తీసుకెళ్లగా విద్యుత్ షాక్‌కు గురై మూడు గేదెలు మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశాడు. గేదెల పాలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని, సుమారు రెండు లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని తెలిపాడు. సంబంధిత సెస్ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు కన్నీరు మున్నీరుగా విలపించాడు.

# ఆటో డ్రైవర్ల ధర్నా-రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణసౌకర్యం కల్పించడంపై గంభీరావుపేట మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు సోమవారం రోడ్డెక్కారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ధర్నా-రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించారు. మండల ఆటో యూనియన్ అధ్యక్షులు ఇబాదుల్లాఖాన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంతో ఆటోలపై ఆధారపడి జీవనాధారం గడుపుతున్న కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆవేదన వ్యక్తంచేశారు. నిద్ర లేచినసుండి మొదలుకుని రాత్రి వరకు ఆటోలు నడిపి తద్వారా వచ్చే కొద్దిపాటు ఆదాయంతో జీవిస్తున్న ఆటో డ్రైవర్ కుటుంబాలు వీధిన పడే అవకాశాలున్నాయని, ప్రభుత్వం ఆటో నడుపుతున్న వారి కుటుంబాలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కిషన్‌గౌడ్, మహేష్‌గౌడ్, దేవరాజు, శ్రీకాంత్, ఖలీలులతో పాటు దాదాపు మండలానికి చెందిన పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

రుద్రంగి ప్రభాతవార్త:

మండలంలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో హాజరై తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని సెస్ ఏఈ మహేష్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల సెస్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సెస్ ఆధ్వర్యంలో కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సెస్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులు హాజరై తమ విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

# డిటెన్షన్ పద్ధతిని ఎత్తివేయాలి

ప్రభాతవార్త– సుబేదారి:
కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు డిటెన్షన్ పద్ధతిని ఎత్తివేయాలని కాకతీయ యూనివర్సిటి విద్యార్థి ఎస్ఎఫ్ఐ మనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ సర్వో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్పూరి సాయికుమార్ అన్నారు. సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ ఎస్ఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూని వర్సిటీలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్ ముందు డిగ్రీ విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులు ఒక ఇయర్లో మూడు లేదా నాలుగు సబ్జెక్టులు ఫెయిల్ అయినచో డిటెన్షన్ అనే పద్ధతిని కంటిన్యూ చేస్తున్నారన్నారు. కావున ఎంతో మంది పేద విద్యార్థులకు న్యాయం జరు గుతుంది కాబట్టి ఈ యొక్క డిటెన్షన్ అనే పద్ధతిని ఎత్తివేయాలని అన్ని కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఉన్నటువంటి డిగ్రీ కాలేజీల తరుపునుంచి విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారన్నారు. అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులు ఎక్కువగా చదువుతున్నారు. ఆ విద్యార్థులను విద్యకు దూరమయ్యే విధంగా కాకతీయ యూనివర్సిటీ అధికారులు పన్నాగాలు పడుతున్నారన్నారు. కావున దీనిని వెంటనే పర్యవేక్షించి వీసి ఎగ్జామినేషన్ కంట్రోలర్ స్పందించి తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



లేని యెడల డిగ్రీ విద్యార్థుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోలన కార్యక్రమాలు చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, సందీప్, నితిన్, సందీప్, ప్రవీణ్, అఖిల్‌రాజ్, సాగర్, డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :
కేయూలో 2009–14సంవత్సరాల మధ్యకాలంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కేయూ విద్యార్థి ఉద్యమకారులకు గుర్తింపుకార్డు ఇవ్వాలని యూనివర్శిటీ క్యాంటీన్ ముందు డాక్టర్ సంకినేని వెంకట్ ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మేనిఫెస్టోలో పెట్టిన అన్ని అంశాలను అమలు చేయాలని కోరుతున్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమాలకు 250గజాల ఇంటిస్థలం ఇంటి నిర్మాణంకోసం పదిలక్షల రూపాయలు, నామినేషన్ పదవులు అవకాశం ఉద్యమకారులకు పెన్షన్ గత ప్రభుత్వంలో లబ్ధిచేకూరిన ఉద్యమకారులకు ముందు అవకాశం ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లో కేయూకు జరిగిన అన్యాయాన్ని ఈ ప్రభుత్వం భర్తీచేయాలని ఉద్యమకారుల గుర్తింపులు ఎలాంటి వివక్షత ఉండకుండా ఉద్యమంలో పాల్గొన్న ఫోటో పేపర్ గుర్తింపు ఇలా వాటిద్వారా గుర్తించాలని, కేసులతో సంబంధం లేకుండా అవకాశాలు కల్పించాలని వారు కోరారు. మంగళవారం మధ్యాహ్నం రెండుగంటలకు మీటింగ్ ఉంటుం దని, విద్యార్థి ఉద్యమకారులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ నర్సింగరావు, డాక్టర్ రవీందర్, డాక్టర్ దేవోజి, డాక్టర్ సంజీవ్, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ రమేష్, డాక్టర్‌ప్రవీణ్, డాక్టర్ సత్యజుల రాజునాయక్, మోహన్‌రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయినికి సిపిఐ అభినందనలు

ప్రభాతవార్తప్రతినిధి– హన్మకొండ:
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి హనుమకొండకు విచ్చేసిన నాయిని రాజేందర్‌రెడ్డిని సోమవారం సిపిఐ నాయకులు హనుమకొండలోని సర్క్యూట్ గెస్ట్ హౌస్‌లో కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, బోకే అందజేసి శుభాకాంక్షలు



తెలిపారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు కోరారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో వేలాది మంది పేదలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మసీదు కమిటీ ఎన్నికల్లో హోరాహోరి

**మసీదు కమిటీ ఎన్నికల్లో హోరాహోరి**
**- మూడు వర్గాల్లో పోటీ**
**- అందులో ఖబరస్తాన్‌లో శివలింగం వర్గం**

పరకాల– ప్రభాతవార్త:
పరకాల వక్ఫ్‌బోర్డు పరిరక్షణ బాధ్యతలు చేపట్టే నాయకులు ఆయా ఆస్తుల పరిరక్షణకు పాటుపడాలి. ఎన్నికల్లో ఆ వక్ఫ్ ఆస్తులను అమ్ముకునే వారు సైతం బరిలో నిలిచారని స్థానిక ముస్లింలు ఆరోపిస్తున్నారు. రెండు దశా బ్దాల అనంతరం జరుగుతున్న ఈ ఎన్నికల పోటీలో అవగాహన లేని నాయకులు దోపిడి చేసిన నాయకులు పోటీ పడుతున్నారని ముస్లిం సోదరులు బహిర్గతంగా చెబుతున్నారు. వీళ్లంతా కలిసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా ఖబరస్థాన్ స్థలాలను అమ్ముకోవడానికి కుట్ర పన్నుతున్నారని ముస్లింలు ఆరోపిస్తున్నారు. వీళ్లకు మంచి చేసేవాడు అవసరం లేదు. అమ్ముకునే వారు కావాలని అనుకుంటున్నారు. పోటీలో ఉన్న మూడు వర్గాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ జెండాలు కప్పుకోవడం గమనార్హం. ఇప్పటికే ఖబరస్థాన్ స్థలాలను అమ్ముకొని సొమ్ము చేసుకున్న నాయకులు కొమ్ముకాస్తారా అని ఆ ముస్లిం పోటీ వర్గీయులు ప్రశ్నిస్తున్నారు.

## బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ ఈబీసీ విద్యార్థులకు ఎలాంటి ఆంక్షలు నిబంధనలు లేకుండా ప్రభుత్వమే పూర్తిగా ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలని బీసీజాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తిచేశారు. సుబేదారిలో ముఖ్యమంత్రికి లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు బీసీ ఈబీసీ విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం నుంచి ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తిగా ప్రభుత్వమే ఫీజులు చెల్లించే విధంగా



చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం కింద ప్రతి సంవత్సరం రెండువేల మంది బీసీ విద్యార్థులను విదేశాలకు పంపించే విధంగా కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించకుండా అన్యాయం చేసింది కాబట్టి బీసీ విద్యార్థులకు న్యాయం చేసేవిధంగా పూర్తి ఫీజులు చెల్లించడంతోపాటు పూలే విదేశీ విద్యాజ్యోతి పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్, రమేష్, బీసీ విద్యార్థి నాయకులు జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :




కేయూ క్యాంపస్‌లోని ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యప్రసాద్ ప్రారంభించారు. ఫార్మసీ కళాశాల చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి చెత్తను దూరం చేసి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో సుమారు 150మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శశిధర్, డాక్టర్‌సుజాత, డాక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ పరీక్షల పరిశీలన

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :



కేయూ పరిధిలోని బీటెక్ ఏడవ సెమిస్టర్ పరీక్షలను యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాసరావు పరిశీలించారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన వారిలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య వి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ సిహెచ్.రాధిక పాల్గొని పరీక్షలను పరిశీలించారు.

# నిధులు నిలిచాయి..అభివృద్ధి ఆగింది.. పల్లె పాలన సాగేదెలా?




**మిర్యాలగూడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** గ్రామాల సత్వర సమగ్రాభివృద్దే లక్ష్యంగా గత ప్రభుత్వం పంచాయతీలకు నేరుగా నిధులు విడుదల చేసినప్పటికీ ప్రస్తుతం వాటి రాక మందగించడంతో గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయింది. పంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందించే 15వ అర్థిక సంఘం, ఉపాధి హామీ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించే రాష్ట్ర అర్థిక నిధులు, సాధారణ నిధులతో గ్రామసభలు, గ్రామపంచాయతీ తీర్మాణం మేరకు నిర్థేశించిన పనులు చేపడుతారు. వాటిలో ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణ ప్రధానమైనవి. 2011 జనాభా ప్రాతిపదికన తలసరి గ్రాంట్లను అయా పంచాయతీలకు ప్రతి మూడు నెలలకొకసారి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తోంది. గ్రామపంచాయతీల నిర్వహణలో భాగంగా కొన్ని ప్రభుత్వశాఖలు అన్‌టైడ్ నిధులను సైతం విడుదల చేస్తోంది. పంచాయతీలో పదవీకాలం ముగిస్తున్న సమయంలో సుమారు గత అరు నెలల నుండి రాష్ట్ర అర్థిక నిధులు కేటాయించకపోవడంతో పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పలువురు సర్పంచులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడప్పుడు ఇచ్చే అరకొర నిధులను వినియోగించడంలో తరచూ ఫ్రీజింగ్ విధించడంతో చెక్కులు పాస్ కాక బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుత వానకాలం సీజనల్లో అంటువ్యాధులు ప్రబలకుండా నీటి ట్యాంకుల క్లోరేషన్, బ్లీచింగ్ వెదజల్లడం, దోమల నివారణ మందులు పిచికారి సొంత నిధులతో చేపడుతున్నట్లు వాపోయారు. సర్పంచులకు అందించే గౌరవ వేతనం సక్రమంగా అందక మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీల్లో పలు గ్రామపంచాయతీలు నిధుల కొరతతో నిర్జీవంగా తయారయ్యాయి. వాటిలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో సాధారణ నిధులు సైతం అందుబాటులో లేక సిబ్బంది వేతనాలు, అంతర్గత రహదారుల నిర్వహణ, కరెంట్ బిల్లుల చెల్లింపు, ట్రాక్టర్ ఈఎంఐ నిర్వహణ కడుబారంగా తయారైందని పలువురు సర్పంచులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు వివిధ పద్దుల కింద రావాల్సిన బకాయిలను సకాలంలో చెల్లిస్తే గ్రామ స్వరాజ్యానికి బాటు వేసిన వారవుతారని పలువురు పేర్కొంటున్నారు.

# నేటి నుంచి గ్రామీణ ఉద్యోగుల నిరవధిక సమ్మె

### సెంట్ పెర్సెంట్ సమ్మెలో పాల్గొననున్న ఉద్యోగులు

### గ్రామాల్లో నిలిచి పోనున్న తపాల సేవలు




**పెన్‌పహాడ్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** తమ సమస్యల సాదనకై గ్రామీణ తపాలా ఉద్యోగులు నేటి నుండి సమ్మె సైరన్ మోగించారు. ఈ సమ్మెతో గ్రామీణ ప్రాంతాల్లోని బ్రాంచి తపాల కార్యాలయాలు మూతపడనున్నాయి. దేశ వ్యాప్తంగా 2 లక్షల 50 వేల మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. డివిజన్ స్థాయిలో 317 బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న 520 మంది 100 శాతం ఈ సమ్మెలో పాల్గొననున్నారు. ఈ సమ్మె ద్వారా గ్రామీణ ప్రజలకు తపాల సేవలు నిలిచిపోనున్నాయి. 150 సవత్సరాల చరిత్ర కలిగిన తపాల శాఖలో గ్రామీణ తపాల ఉద్యోగులు పర్మినెంట్‌కు నోచుకోక వెట్టి చాకిరితో మగ్గుతున్నారు. ఇటు సాలి సాలని వేతనాలతో అటు అధికారుల టార్గెట్‌తో సతమతమవుతున్నారు. అతి తక్కువ వేతనంతో కుటుంబాలను సాకలేని పరిస్థితిలో తమ కోసం ఏర్పాటు చేసిన కమలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫారసులను అమలు చేయాలని 1977 లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని ఎన్నిసార్లు ఆందోళన చేసిన పోస్టల్ శాఖ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పార్లమెంట్ శీతాకాల సమయంలోనైనా తమ గోడును కేంద్ర ప్రభుత్వం వింటుందని ఏజిడిఎస్‌యు, ఎన్‌యుజిడిఎస్‌యు యూనియన్లు పిజెఎసిఏ గా ఏర్పడి ఈ సమ్మెకు సద్ధమైనట్లు గత నెలలోనే తపాల శాఖ డిజి, పోస్టల్ సెక్రటరీకి కేంద్ర సర్కిల్ నాయకులు సమ్మె నోటీస్ అందించారు. అయినప్పటికీ పోస్టల్ శాఖ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అనివార్యంగా నిరవధిక సమితిలోకి వెళ్తున్నట్లు ఆయా యూనియన్ల నాయకులు తెలిపారు. రూల్ 3 ప్రకారం రోజుకు నాగులు గంటలు చేయించుకుంటున్నారని అలా కాకుండా ఎనిమిది గంటల పని దినాన్ని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా అందించి అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని, కమలేష్, చంద్ర కమిటీ సిపారసు చేసిన సీనియర్ గ్రామీణ తపాల ఉద్యోగులకు 12, 24 36 సంవత్సరాల సర్వీస్ కలిగినవారికి అదనపు ఇంక్రిమెంట్ అందించాలని, ఉద్యోగితోపాటు కుటుంబా లకు ఆరోగ్యపరంగా హెల్త్ కార్డు అందించి వైద్య సౌకర్యం కల్పించాలని, రిటైర్డ్ అయ్యే ఉగ్యోగులకు ఐదు లక్షల గ్రాడ్యుటీ, ఐదు గ్రూప్ ఇన్సూరెన్స్, 180 రోజుల సెలవు దినాలను నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలని, బిజినెస్ టార్గెట్‌ల పేరుతో అధికారులు వేదింపులను తొలగించాలని, కమలేష్ చంద్ర కమిటీ సిపార్సు చేసిన బంచింగ్ అమలు చేయాలని, ఇన్సెంటివ్ కమిషన్ పద్దతి రద్దు చేసి ప్రతి పనిని వర్క్ లోడ్‌లోకి తీసుకోవాలని, ప్రతి బ్రాంచ్ పోస్ట్ ఆపీస్‌లో సేవలను అభివృద్ధి చేయడం కోసం మొబైల్ డివైజ్‌లు ఉపసంహరించి లాప్టాప్‌లు ప్రింట ర్లు, బ్రాడ్బ్యాండ్ నెట్వర్క్ అన్ని బ్రాంచ్ ఆపీసులకు కల్పించాలని తదితర డిమాండ్‌లతో నిరోధిక సమ్మె చేపట్టినట్టు యూనియన్ నాయకులు తెలిపారు.

### న్యాయమైన డిమాండ్ల సాధనకే సమ్మె: సూర్యాపేట పిజెసిఏ కన్వీనర్



గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల కోసమే నిరవధిక చేపట్టడం జరిగింది. గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పర్మినెంట్ చేయాలని గత ఆగస్టు 8న డివిజన్ స్థాయిలో ఒకరోజు, సెప్టెంబర్ 12న సర్కిల్ స్థాయిలో ఒకరోజు, ప్రధాన కార్యాలయం వద్ద నిరసన తెలిపి అక్టోబర్ 4న ఒకరోజు సమ్మె చేయడం జరిగింది. అయినప్పటికి ప్రభుత్వం కానీ పోస్టల్ శాఖ కానీ గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పట్టించుకోకపోవడంతో అనివార్యంగా నిరుదిక సమ్మె చేపట్టడం జరిగింది. ఈ సమ్మెలో డివిజన్ స్థాయిలో 317 బ్రాంచ్ కార్యాలయాలలోని 520 మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొంటున్నారు. ప్రజలు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# చింతపల్లి ఎస్ఐను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

### సివిల్ తగాదాలలో తల దూరిస్తే ఉపేక్షించేది లేదు

### ఎస్పీ అపూర్వ రావు



**చింతపల్లి ప్రభాతవార్త:** చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీ పాలెం తండాకు చెందిన నేనావత్ సూర్య నాయక్ భూవివాదంలో స్టేషన్‌కు రప్పించి కొట్టడంతోనే మృతి చెందడానికి కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపణ చేసిన విషయం విధితమే. ఈ విషయం స్పందించిన నల్గొండ జిల్లా ఎస్పీ అపూర్వరావు స్పందించి, చింతపల్లి ఎస్సై సతీష్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. భూ వివాదంలో తలదూర్చి అత్యుత్సాహం చూపించినందుకు ఐజీపీ ఆదేశాలతో చర్యలు తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. పోలీసులు వివాదాలు, సివిల్ విషయాలలో జోక్యం చేసుకోవద్దని, ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు.

# ఆదర్శపాఠశాల ఆవరణంలో చెలరేగిన మంటలు

### పొగతో కమ్మేసిన మంటలు... భయాందోళనలలో విద్యార్థులు

### నిత్యం విషసర్పరాలతో హాస్టల్ విద్యార్థులు, ఉపాద్యాయులు ఇబ్బందులు



**పెద్దఅడిశర్లపల్లి, డిసెంబర్11, ప్రభాతవార్త:** మండలం కేంద్రంలోని ఆదర్శపాఠశాల ప్రాగంణంలో మధ్యాహ్నం సమయంలో పాఠశాల ఆవరణంలో ఒకేసారి భారీ ఎత్తున మంటలు చెలరేగిన సంఘటన సోమవారం నాడు చోటుచేసుకుంది, పాఠశాల ఉపాధ్యాయులు తెలిపిన వివరాలు ప్రకారం పాఠశాల ప్రాగంణంలో జాలు నీటి కారణంగా పెద్ద ఎత్తున్న జమ్ము కమ్ముకుని ఉంది, పాఠశాల ప్రక్కనగానే రహదారి వెంబటి వెళ్లే గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల సమీపంలో నిప్పు పెట్టడంతో పాఠశాల ఆవరణంలోని జమ్ములో మంటలు చెలరేగిన్నట్లు తెలిపారు, దీంతో పాఠశాల ఆవరణం మొత_ం పొగతో కమ్మేసి పెద్ద ఎత్తున మంటలు రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనలకు గురి అయ్యారు, పాఠశాల ఆవరణంలో హాస్టల్ విద్యార్థులకు విద్యుత్ సరపరా అయ్యే తీగలు పూర్తిగా దగ్ధం అయ్యింది, ఉపాధ్యాయులు వెంటనే అగ్నిమాపకం సిబ్బందికి సమాచారం తెలపడంతో పాటు స్థానికంగా ఉన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరు కలిసి నీటితో మంటలను కొంతమేరకు అదుపులోకి తీసుకవచ్చారు, పాఠశాల ఆవరణంలో పెద్ద ఎత్తున జమ్ము పెరగడంతో హాస్టల్‌లో ఉండే విద్యార్థులు పాములు, తేళ్లు హాస్టల్‌లోనికి వస్తున్నాయని విద్యార్థులు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు, ఎటు నుంచి ఏ విష సర్పాలు వస్తాయేమో అన్న భయంతో హాస్టల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాఠశాల విద్యార్థులు భయాందోళనలు చెందుతున్నారు, పాఠశాల ఆవరణంలోని భారీగా పెరిగిన జమ్మును తొలగించి విషసర్పాల బారి నుండి మాకు రక్షణ కల్పించమని ఉన్నతాధికారులను విద్యార్థులు వేడుకుంటున్నారు.